# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



WHERE ARE OUR BOYS??? SEE P.19.

[redacted]

Non-Profit Org.
Bulk Rate
US Postage
PAID
[redacted]

MAY 1987

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

యువకవి చైతన్య ఆ వూరు కొత్తగా వచ్చాడు. స్థానికంగా అప్పుడే అనేక సమ్మేళనాల్లో పాల్గొన్నాడు. కొత్తగా వచ్చాడేమో అందరితో పరిచయం పెంచుకుంటున్నాడు. ఆ వూళ్ళో పేరున్న రచయిత సుందర్. అతన్ని "విష్" చేసి పరిచయం చేసుకున్నాడు. వాళ్ళిద్దరూ అనేక సాహిత్య విషయాలు చర్చించుకున్నారు.

"మీరెక్కడ పని చేస్తున్నారు?" అడిగాడు సుందర్.

"టెలిగ్రాఫ్ ఆఫీసు" అంటూ ఎడ్రస్ కూడా చెప్పబోయాడు చైతన్య.

"నాకు తెలుసులెండి! టెలిగ్రాఫ్ ఆఫీసు తెలియక పోవడమేమిటి!"

ఓ రోజున సుందర్ టెలిగ్రాఫ్ ఆఫీసుకు సరాసరి వచ్చాడు. చైతన్య ఆదరంగా ఆహ్వానిస్తూ అతని చేతిలో అద్దం పగిలి ఫ్రేము విరిగిన కళ్ళజోడు చూసి

"ఇదేమిటి?" అని ప్రశ్నించాడు.

## కళ్ళజోడు

"ఆఁదీనికోసమే— బజారుకొస్తుంటే ఇది కిందపడి పగిలింది. అర్జంటుగా ఓ నలభై కావాలి. లేకపోతే కళ్ళు కనబడవు. జేబులో డబ్బు తీసుకురాలేదు. మళ్ళీ రేపిస్తా" సీరియస్‌గా చెప్పాడు సుందర్.

'అసలే కళ్ళజోడుగదా!'అని ఆలోచించకుండా నలభై ఇచ్చాడు చైతన్య.—

"అన్నట్టు సుందర్ మా ఆఫీసుకొచ్చాడు. కళ్ళజోడు కిందపడి పగిలిందట..." ఆరోజు సాయంత్రం పార్కులో చేరిన సాటి రచయితలు సురేష్, బాబ్జీలతో అన్నాడు చైతన్య. విషయం సాంతం చెప్పకుండానే పగలబడి నవ్వుతూ వాళ్ళిద్దరూ...

"డబ్బులడిగాడా?"

"ఎంతిచ్చారు?"

"నలభై..."

"కృష్ణార్పణమ్!!"

"అదేమిటండీ! ఓ రచయితని అలా శంకిస్తున్నారు." అమాయకంగా ప్రశ్నించాడు చైతన్య.

"సరే! చూడండి!!" అన్నారు ఇద్దరూ అసలు విషయమేదో దాస్తున్నట్లు నవ్వుతూ—

సుందర్ చాలాసార్లు కలిశాడు చైతన్యని. నెలలు గడిచిపోతున్నాయి. సాహిత్యం తప్ప అతను వేరే విషయం మాట్లాడ్డంలేదు.

సురేష్ ఓరోజున చల్లగా బయటపెట్టాడు—సుందర్ దగ్గర రెండు కళ్ళజోళ్ళున్నాయని, రెండో కళ్ళజోడు అమాయకుల దగ్గర అప్పులిప్పిస్తుందని... ... అతని అలవాట్లకు అతను బానిసని—

—జోరాశర్మ




అయిన్‌స్టీన్ తన మేనల్లుడి పెళ్ళికి వెళ్ళి వధూవరులను ఆశీర్వదించారు. కొన్నిసంవత్సరాల తరువాత వారు తమ 18 నెలల బాబును అయిన్‌స్టీన్ ఆశీర్వాదం తీసుకొచ్చారు. ఆ బాబు అయిన్‌స్టీన్ ముఖం వైపు ఒక సారి చూచి ఏడుపు లంకించుకున్నాడు. పాపం తల్లిదండ్రులు ఇబ్బందిగా ముఖాలు పెట్టారు. వారినిచూసిన ఐన్‌స్టీన్ నవ్వుతూ "చూడు బాబూ, నా గురించి మా మేనల్లుడు నిజంగా ఏం ఆలోచిస్తున్నాడో చెప్పిన మొట్టమొదటి వాడివి నువ్వే!" అన్నారు ఆ బాబుతో.

డాక్టర్ శామ్యూల్ జాన్సన్ ఒక మిత్రునితో చాలాసేపు వాదించిన మీదట అతను— "మీరెంత వాదించినా మీరు చెప్పే విషయాన్ని నేనుఅంగీకరించలేను" అన్నాడట. దానికి జాన్సన్‌గారు "అవునులెండి. నిజమే! నేను మీకు వాదంచెప్తే వాదం చెప్పగలను గాని దాన్ని అర్థ చేసుకునేబుర్ర మీకు ఎక్కడ్నుంచి తేగలను!" అనేసరికి అవతలి పెద్దమనిషి మళ్ళీ నోరెత్తలేదట.

—కె. శ్యామ్‌మోహన్. అమలాపురం



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి: 4 మే 1987 సంచిక: 5



**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986–1988**

President
Dr. Rama K. Jonnada
(201)267–1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565–7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821–4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267–7424

Committee Chairpersons

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390–4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201)445–3279

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886–4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297–7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445–6098



*Editor*
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


[illegible]:
[illegible].

__మా మాట__: ఇంతకు ముందు చెప్పిన విధంగా వేసవిలో ఎన్నో కార్యక్రమములు వస్తున్నాయి.

1. మొన్న జరిగిన మాండొలిన్ శ్రీనివాస్ సంగీత కచ్చేరీకి మీరంతా విచ్చేసి ఆ కార్యక్రమమును జయప్రదము గావించినందులకు మీకు కృతజ్ఞతలు.
2. జూన్ 7వ HHH తరఫున మళ్ళీ ఒక కచ్చేరీ జరుగుతున్నది. IS 237, Colden ST. Flushing NY 11355. సమయం: 4.30 గం. వివరములకు: (718)762-7193, (718) 565-7543 లను పిలవండి.
3. జూన్ 13వ గాని, 27వ గాని హైదరాబాదులోని మరో ఆర్ట్ థియేటర్స్ వారి "కీచక వధ" ఏకాంకిక ప్రదర్శింపబడుతున్నది.
4. జూలై 18వ ఆనాటి తరఫున విచ్చేస్తున్న కుమారి సరళ కుమారి కూచిపూడి నృత్య ప్రదర్శన.
5. ఆగష్టు నెలలో తెలుగు జ్యోతి సహాయార్థము మన సంఘ సభ్యులు ప్రదర్శిస్తున్న భమిడిపాటి రాధాకృష్ణ రచన "ఇదేమిటి" ప్రదర్శన
6. జూలై 11, 12వ తేదీలలో St-Louis లో ఆరవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము.

మీ అందరి సహాయ సహకారాలు ఈ కార్యక్రమముల జయప్రదానికి కావాలని కోరుతున్నాను.

ఇంతే మరి
రామకృష్ణ జొన్నాద (కీ.శి.)

**విషయ సూచిక ............INDEX:**


1. కళ్ళజోడు .. కథ .. జోరాశర్మ ........ 3
2. మా మాట ........ 4
3. APPLICATION FORM ........ 5
4. టెంకాయ దెబ్బ కథ ..... బులుసు సాయిరాం ........ 6
5. ఆదర్శం ... గేయం ... ప్రయాగ సుబ్రహ్మణ్యం ........ 6
6. 20 Questions ... KVRAO ........ 7
7. Question of Month ........ 8
8. MANDOLIN SRINIVAS CONCERT ........ 8
9. దేశం సీరియస్, స్టాక్ ఎక్సేంజీ యట్లే ... సేయస్సేమరరీ ........ 10,11,12,13
10. ఉగాది కార్యక్రమం ... సమీక్ష ... శరత్ర వేణుగోపాల్ ........ 14
11. తేజస్విని ప్రశంసా పత్ర బహూకరణ ........ 15
12. శృంగార తరంగిణి .. మాదుగుల ఫణిశర్మ ........ 16
13. భరత నాట్య రంగేట్రం ........ 17
14. TEACHINGS OF PRAHLADA .. VENKAT N. KANUMALLA 18
15. YOUR Q'S & OUR A'S ........ 19
16. సుందర కాండము ........ 20,21,22, 23
17. MATRIMONIAL ........ 24
18. అమెరికాలో బంధు మిత్రులు .. భావరాజు [illegible] ........ 25
19. మనలో మన మాట .... అలివేలుమంగ శాస్త్రి ........ 25
20. త్యాగరాజ కీర్తన .... సత్యరామ ప్రసాద్ ........ 26,27
21. అన్నపూర్ణ .... భైరవయ్య ........ 27
22. వెలుగా వెలుగా .. గేయం ... తిరుమూరు సుధాకర్ రెడ్డి ........ 27
23. స్వప్న స్వగతం ... గేయం .. బొల్లెపల్లి మధుసూదన రాజు ........ 28
24. TAXES ... DAMA VENKAIAH ........ 29,30,31,32
25. ఇల్లు పట్టిన శని ... కథ ... శ్రీ కృష్ణ ........ 33
26. Answers to 20 Questions



__ADVERTISERS__: 1.SHOBHA SAREES..34;Ali Enterprises..31.ATIF..2;B&A Securities..7 ;Bank of Baroda..9 ;Bank of India..17;Century 21..12;Coral & Jade Novelty..11 ;Dama Venkaiah..16;Data Guru..14;Delhi Palace.24;FOSTER LABS:8. ;India Bazaar..22;Jewels India..3;Kamala Enterprises..15;Kasthuri Potharaj M.D...27,Krishna Vempaty..27;Lakshmi Palace..5;Lakshmi Vadapalli M.D...12;Madras Sari Center..30;Murthy Mukkavilli..26;Paul Rajan.26 ;Prasad Gudavalli M.D...27;Radhika Nagubandi..22,R.K. Video..25;R.V. Yerramilli M.D...15;Sapna Sarees..35;Sam & Raj..36;Sari Emporium..14;Skyline Travels..20;State Bank of India..13;Thoga Viswam..21;Vijaya Radhakrishna M.D..21;VRD Systems..25;Neetha Corals..5. PRIYA FABRICS...19.



**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

Dear all members: **IMPORTANT**

WE WILL BE PUBLISHING A DIRECTORY OF ALL OUR MEMBERS BY THE 15TH OF JUNE, 1987. WE REQUEST YOU TO RENEW THE MEMBERSHIP BY APRIL 30, 1987 AND SEND US YOUR NAME, OCCUPATION, YOUR SPOUSE NAME AND OCCUPATION, YOUR ADDRESS, YOUR CHILDREN'S NAMES AND THEIR DATES OF BRITH. WE WILL BE MAILING THE DIRECTORIES BY JUNE, 1987. IF YOU DO NOT RESPOND QUICKLY WE ARE AFRAID THAT YOUR NAME WILL NOT APPEAR IN THE DIRECTORY. THANKS FOR YOUR COOPERATION. TFAS.......

జూన్ 15, 1987 కంతా మన సమితి సభ్యత్వపు పట్టికను ప్రచురించవలయునని మా కార్యవర్గము నిర్ణయించింది. ఏప్రిల్ 30, 1987 లోగా మీ సభ్యత్వపు రుసుములను చెల్లించి మీ పేరు, మీ కుటుంబ సభ్యుల పేర్లు, మీ పిల్లల జన్మదినము, మీ యొక్క, మీ సహచారి యొక్క ఉద్యోగ వివరములు పంపండి. ఆ నాటికి చేరకపోతే మీ వివరములు పట్టికలో ప్రకటింపబడవు. మీ సహకారమునకు కృతజ్ఞతలు —— తె. క. స.

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___ ( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________ LAST ______________________ FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________ LAST ______________________ FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________________ ______________________

ADDRESS: ______________________ NO./STREET/APT.NO.

______________________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ______________________ MEMBER'S ______________________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS c/o Ms. Nirmala Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.


# LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES. WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564



CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

**NEETHA CORALS**
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# టెంకాయ దెబ్బ కథ

బులుసు సాయిరాం



పెకాసం పెసిడెంటు

దేనికంటారా?

శ్రీ శ్రీ శ్రీ నటచోర, నటభ్రష్ట కుప్పేశ్వరరావు గారి ఫాన్స్ ఎసోసియేషన్‌కి ఎదురన్నదే లేక యునాని మస్‌గా ఎన్నికయిన అభ్యర్థి!

ఆరోజు పెసిడెంట్ పెకాసం అండ్‌కో చాలా చాలా హడావుడిగా ఉన్నారు. కారణం ఆరోజు వారభిమాన హీరోగారి పిక్చర్ రిలీజు.

"సెక్రటీ"

"వస్తున్నా గురూ..."

"గురూ" అన్న సెక్రటీ సంబోధన పెసిడెంటు పెకాసానికి నచ్చదు. ఒకసారన్నా వార్నింగ్ ఇవ్వకపోతే ఇలాగే కంటిన్యూ అవుతాడని మనసులో అనుకొనిన వాడై, "సెక్రటీ" అని గట్టిగా పిలిచాడు.

"వస్తున్నా గురూ..."పాతాళ భైరవి సినిమాని పద్మనాభం ఫక్కీలో సాగదీసుకుంటూ, పడుతూ లేస్తూ వచ్చాడు సెక్రటీ. 'నే నెవర్ని?' హుందాగా అడిగాడు పెసిడెంటు పెకాసెం.

"ఇదడగటానికా గురూ అంత గట్టిగా పిల్చావ్" నీరసంగా అడిగాడు సెక్రటీ.

"అవును నేనెవర్ని?" గదమాయిస్తూ రెట్టించి మరీ అడిగాడు పెసిడెంటు పెకాసెం.

"ఓస్! నాకామాత్రం తెల్వాదనుకున్నవేటి గురూ. నువ్వు నువ్వే...". ఇకిలిస్తూ అన్నాడు సెక్రటీ.

"వేళాకోళంకాదు చెప్పు నేనెవర్ని?" చెప్పు చెప్పక పోయావా నీతల వేయి చెక్కలవుతుందనే ధోరణిలో బెదిరించాడు పెసిడెంటు పెకాసెం.

అయోమయంగా పెసిడెంటు పెకాసెం మొహం కేసి చూస్తూ..."శ్రీ శ్రీ శ్రీ నటచోర, నటభ్రష్ట, నట విహీన కుప్పేశ్వరరావుగారి అభిమాన సంఘానికి ఎదురన్నదే లేక యునానిమస్‌గా ఎన్నికయిన పెసిడెంటువి నువ్వే కదు గురూ!" అన్నాడు బళ్ళో పాఠం అప్పచెప్పే కుర్రాళ్ళా బుద్ధిగా చేతులు కట్టుకుని.

"అవునా, కాదా?"

"అందుకు డవుటేటి గురూ!"

"మరి నువ్వు మాకు మర్యాదివ్వాలా లేదా?"

"మరంతే కదు గురూ!"

"ఇకనించి ఆ 'గురు' 'గిరు' అని పిలవటం మానెయ్యాలి. చక్కగా 'పెసిడెంటుగారూ' అని, లేదా 'పెసిడెంటు పెకాసెంగారూ' అని పిలవాలి. అండర్ స్టాండ్?"

"యస్ గురూ... సార్ పెసిడెంటు గారూ..."

"సర్సరి...అన్నీ సిద్ధమేనా?"

"సిద్ధమే గురూ...కాదు పెసిడెంటు గారూ..."

పెసిడెంటు పెకాసెం అండ్‌కో అంతా హాల్ దగ్గర చేరారు. పెసిడెంటు పెకాసెం తమ సంఘ ఇతర సభ్యుల నుద్దేశించి, "ఫ్రెండ్స్! మన హీరోగారు స్క్రీన్ మీద కనిపించగానే పూలు జల్లి, టెంకాయ కొట్టాలి. తరువాత మన హీరోగారు హీరోయిన్‌తో గంతులు(**steps**) వేస్తున్నప్పుడు మళ్ళీ పూలు జల్లాలి. బుడగలు ఎగరెయ్యాలి. మళ్ళీ మన హీరోగారు భగ్న ప్రేమికుడై బుడ్డీ పట్టుకుని విషాద గీతం ఆలాపిస్తున్నప్పుడు, **climax** సీన్‌లో విలన్‌ని వాడి పరివా రాన్ని ఒక్కడే చిత్తు చిత్తుగా తంతున్నప్పుడు, గ్రూప్ ఫోజ్ అప్పుడు పూలు జల్లాలి, బుడగలు వదలాలి. శుభం పడినప్పుడు ఇంకో టెంకాయ కొట్టలి, చిల్లర పైసలు విరజిమ్మాలి."

"అర్థమైందా?" అని వుపన్యసించాడు.

ఇంతలో గంట మోగింది.

పాలోమంటు హాల్లో జొరబడ్డారు.

ఎవరి సీట్లలో వారు సుఖాసీనులయ్యారు.

తెర రెండు వైపులకి తప్పుకుంది.

ముందర కొన్ని ప్రకటనలు.

తరువాత న్యూస్‌రీలు.

తరువాత ఫిలిప్స్ డివిజన్ వాళ్ళతో చిన్న డాక్యుమెంటరీ ఫిల్మ్.

ఎట్టకేలకు "కుప్పి గంతులు" పదిహేను రీళ్ళు పడిందా తెర మీద.

తరువాత అరుపులు, కేకల హోరు సంగీతంతో టైటిల్స్, టైటిల్స్ అయిపోయిన అయిదు నిముషాలకి పెసిడెంటు పెకాసెం అండ్‌కో వారి అభిమాన హీరో గారు తెరమీద దర్శనం ఇచ్చారు. పెసిడెంటు పెకాసెం ఒక్క ఉదుటున కుర్చీమీంచి లేచి, బుట్టలోంచి ఓ టెంకాయ తీసి, బాల్కనీ పిట్టగోడ మీద వీరావేశంతో 'టప్' మనిపించాడు. ఫయ్ ఫయ్ అని ఈలేశారు కుర్రకారు. చప్పట్లు చరిచారు మరి కొందరు. రకరకాలుగా వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు.

ఇంతలో ఓ చిప్ప ఎగురుకుంటూ వెళ్ళి నేల క్లాసులోని ఓ బట్టతల మీద 'ధ'మ్మని పడింది. పడీ పడ్డంతోటి దెబ్బకి గుండుకి చీరుకు పోయింది.

"ఎవ్వడ్రా...కొడుకు" అంటూ ఒంటికాలిమీద లేచాడు. ఎడం చేత్తో చీరుకు పోయిన గుండును సవరించుకుంటూ. టెంకాయ నీళ్ళు క్రింద **chair** క్లాసుని అభిషేకం చేశాయి. ఏ పసి గుంటన్న తెలీక వుచ్చ పోసేడేమో అని అనుకుని కుర్చీలోంచి లేచి తలపైకెత్తి నోరు మూసేసుకుని, కళ్ళు చిన్నవి చేసేస్కుని బాల్కనీ లోకి చూశారు.

హాల్లో కలకలం బయలు దేరింది. ఇంతలో టెంకాయ దెబ్బ తాలూకు మనిషి రొప్పుతూ నేల క్లాసునుంచి బాల్కనీలోకి జనాన్ని తోసుకుంటూ వచ్చి 'ధ'మ్మని గూబ కదలిపోయేలా ఓటిచ్చుకున్నాడు పెసిడెంటు పెకాసానికి. హాలు హాలంతా రయ్యిన తిరుగుతూ పెసిడెంటు పెకాసానికి "పూలు జల్లి కొబ్బరికాయ కొట్టడానికి ఇదేవన్న గుడనుకున్నావ్రా లఫంగి..." అంటూ ఇంకోటిచ్చు కున్నాడు. దిమ్మ తిరిగి పోయింది పెసిడెంటు పెకాసానికి. బిక్కచచ్చిపోయున్నారు అండ్‌కో.

సినిమా హీరోగారు ఈ గొడవంతా తనకేమీ పట్టనట్టు ప్రేయసితో ప్రేమ డైలాగులు అప్ప చెపుతున్నారు.

ఇంతలో ఏవైందంటూ ఏవైందంటూ...హాలు మానేజరు, ప్రొప్రయిటరుగారి చిన్నబ్బాయి సాయంతో ఆదరా బాదరాగా వచ్చాడు.

టెంకాయ దెబ్బ తాలూకు మనిషి రెచ్చిపోయాడు. ఇలాటి పోకిరీ వెధవని హాల్లోకి ఎందుకు రానిచ్చావన్నాడు. ఈ బేవార్సు గాళ్ళని పోలీసులకు అప్పచెప్తేగాని తాను శాంతించనని మొరాయించాడు. "అంతపని మాత్రం చెయ్యొద్దు సార్! కావాలంటే మేం వెళ్ళిపోతాం అని టెంకాయ దెబ్బ తాలూకు మనిషి కాళ్ళా వేళ్ళా బడ్డారు పెసిడెంటు పెకాసెం అండ్‌కో.

తిట్టించుకోవడం తప్ప తిట్టడం ఎరుగని మానేజర్ సినిమాల్లో సూర్యకాంతంలాటి ఇంటిదైన పెళ్ళాన్నోసారి గట్టిగా తల్చుకొని పెకాసాన్ని అండ్‌కోని చెడామడా సంచి దులిపేసినట్టు దులిపేశాడు.

టెంకాయ దెబ్బ తాలుకు మనిషి ఇంక నోటికొచ్చినట్టు తిడుతూనే వున్నాడు ఓచేత్తో చీరుకుపోయిన గుండును సవరించుకుంటూ.

"గెటౌట్" అని గట్టిగా వంగిపోయి మరీ అరిచాడు మానేజరు.

పెసిడెంటు పెకాసానికి హాలింకా రయ్యిన తిరుగుతూండటం మూలాన ఇద్దరు సభ్యుల పెసిడెంటు పెకాసెం చెరో రెక్క పుచ్చుకుని నెమ్మదిగా నడిపించుకుంటూ తీసుకు వెళ్ళారు. మిగిలిన సభ్యులు ఫాలో అయ్యారు తలకాయ వంచేస్కుని. బాల్కనీ గేటుదాకా వెళ్ళి నెమ్మదిగా తలకాయ వెనక్కి తిప్పి చూశాడు పెసిడెంటు పెకాసెం. మిగిలిన వారుకూడా అలాగే చేశారు. తెరమీద వారి అభిమాన హీరోగారు గంతు లేస్తున్నారు హీరోయిన్‌తో.

టెంకాయ దెబ్బ తాలూకు మనిషి ఇంకా ఎడం చేత్తో గుండు సవరించు కుంటూ కుడిచేత్తో లాల్చీ జేబులోని కొబ్బరి చిప్పని బయటికి లాగి పళ్ళతో పీకుతూ నేల క్లాసులోని తన సీటులోకి వెళ్ళి హీరో హీరోయిన్‌గారేసిన గంతుల్లో నిమగ్నుడయిపోయి చీరుకు పోయిన గుండు సంగతి, కొద్ది నిముషాల క్రితం జరిగిన గొడవ సంగతి ఇట్టే మరచి పోయాడు. ●

---

## ఆదర్శం

బుద్బుదాన్ని చూడు
క్షణ జీవితంలో
సప్తవర్ణాలూ
గోచరింప చేస్తుంది
మనిషీ! నీ జీవితకాలంలో
ఏడు రంగులూ చూపలేకపోయినా
నీ కనుపాపలో
ఓ ఎర్రని కాంతిరేఖ
మెరిపించు!

–ప్రయాగ సుబ్రహ్మణ్యం

# " MANDOIN" U. SRINIVAS RECEIVES " K.V. RAO - JYOTHI RAO" AWARD FROM TFAS




Mr. Srinivas receiving the award from Honorable Mr. C.V. Narasimhan



Mrs. & Mr. K. V. Rao receives a recognition award from Honorable Mr. C.V. Narasimhan

## హైదరాబాదులోనూ, ఆంధ్రదేశములోనూ పేరెన్నికగన్న "వంశీ ఆర్ట్ థియేటర్స్" వారి అమెరికా పర్యటన

వంశీ ఆర్ట్ థియేటర్స్ ప్రధాన కార్యదర్శి శ్రీ వంశీ రామరాజు ఆధ్వర్యంలో పదుగురు నటీనటులతో కలిసి "కీచకవధ", "శ్రీకృష్ణ-సత్య", సాంఘిక నాటిక, బుర్రకథ, పాటలు మొదలగు అంశములను ప్రదర్శించబోతున్నారు. శ్రీ మేలాపురం కన్నారావు, శ్రీ ఎల్. వి. యస్. శాస్త్రి, శ్రీ నాగేశ్వరరావు, శ్రీమతి పద్మ, శ్రీ అరుణ్, శ్రీమతి తెన్నేటి సుధ గారలు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. న్యూజెర్సీలో జూన్ నెలలో ఈ కార్యక్రమం వుండవచ్చును. కార్యక్రమం ముందు భారతం, భాగవతం కథలను "SHADOW PLAY" గా చూపించటం వీరి ప్రత్యేకత. అందరూ రావలసినదని ప్రార్థిస్తున్నారు.

IF YOUR LABEL HAS A PINK MARK YOUR SUBSCRIPTION IS NOT RECEIVED FOR 1987. PLEASE HURRY UP. WE HAVE TO PUBLISH OUR DIRECTORY. PLEASE SEND DETAILS
TFAS


BANK OF BARODA

**We bring you 78 years of service. Dedication and Experience...**
**...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

# దేశం సీరియస్. స్టార్ట్ ఇమిడియట్లీ

పేయస్సే మురళి

"దేశం కాలి తగలడి బూడిదై బుగ్గై మసై పోతోందిటరా బ్రదర్"

"ఏమైందిగురూ ?"

"ఏమయ్యిందా? దేశం కాష్టంలాగా రగిలి, మండి, ప్రజ్వరిల్లి, భుగభుగలాడి కణకణా పిగిలి చస్తోందటయ్యా. అన్నపూర్ణలాంటి మన ఆంధ్రమాత మబ్బుల్లేని ఆకాశమై, వర్షాలు పడక ఆఖరికి గోదావరితో సహా నదులన్నీ ఎండిపోయి దుర్భిక్షమై లబో దిబోమని అఘోరిస్తోందట. భాగ్యనగరంలో కుళాయిలు గాలి కూతలు కొడ్తున్నాయదే తప్ప, నీటిచుక్క కార్చటం లేదట. ఎండనక, వాననక శరీర కష్టం చేసే రైతు సోదరులు పంటలు లేక పస్తులు పడుకుంటున్నారట. దేశంలో మూడొంతుల జనం కరువు కాటకాల దెబ్బ తాళలేక గ్రామాలు వదిలి పట్టణాలకు వలసపోతున్నారట. మాలమాదిగలు మాకు పొలాలు యిస్తారా యివ్వరా అంటూ పోరాటానికి సిద్ధం అయిపోతున్నారట స్త్రీలు చదువుమాని, ఉద్యోగాలు మరిగి యింటి పనుల్లో తమతో సమానంగా భర్తలు కూడా పాలు పంచుకోవాలని సవాలు చేస్తున్నారట. అయ్యో, అయ్యో నా దేశం! నా ఆంధ్రదేశం. నా తల్లి బోరున ఏడుస్తోందటరా"

"ఇయ్యన్నీ కొత్తేం కాదులే గురూ. నలభై ఏళ్ళుగా, ఆ మాటకొస్తే వాలుగొందల ఏళ్ళుగా యీ మాటలే యింటున్నాం అది 47 లో మాటలే అప్పుడు మనం సిమెంట్ ఫ్యాక్టరీ ఒకటి కట్టిస్తున్నాం దేశంలో సిమెంట్ కరువొచ్చింది. మనం ముందాలోచనతో సరుకు నిలవ చేశాం. కరువొచ్చిన టయింలో ధరలు బాగా పెరిగాయి. మనకిపదిరెట్లు లాభాలొచ్చాయ్ ఆటయంలో కూడా ఇలాగే కావా సెర్ద కాలం అచ్చిందని యిన్నాన్లేగురూ. దేశంలో కరువన్నారు. ఉత్తరాదిన ఇందువులు, ముస్లింలు కొట్టుకు సచ్చేరని యిన్నాం సిక్కులోళ్ళు ఇందువుల్తో కలిసి ముస్లివోళ్ళతో యుద్ధాల్చేశారని యిన్నాం. తెలంగాణాలో రేజాకార్లు ఆడోళ్ళని బలవంతాలు సేసేరని యిన్నాం. అనర్ధమన్నారు. గ్రింజలరేట్లు పెరిగేయి సంచదార, మిల్లుబియ్యం రేషనింగ్ చేశారు. 57లో ఓసారి, 58లో ఓసారి, 62లో, 71లో, 74లో ఓసారి ఎన్నిసార్లు రాలేదు కరువు భాగ్యనగరంలో కుళాయిలు అంటావనువ్ అసలు పల్లెటూళ్ళలో కుళాయిలే లేవు కదయ్యా. ఏడాదికోసారి, ఎన్నిసార్లు రాలేదయ్యా కరువు? కరువొచ్చి నష్టపడ్డా దేశం మందలానేవుంది. ధరలు పెరగతానే ఉన్నయ్. అనలు పడవ్ ఇళ్ళంటుకుపోతంటాయ్. మాలోళ్ళు మాదిగోళ్ల పొలాలియ్యమని అడగలానే ఉంటారు. ఈ విషయాలన్నీ నూస్ పేపరోళ్ళ కొదిలేసి. మనం మన ఏషాలేంటో, మన ఫేక్టరీలేంటో, మన ఏ పొలాలేంటో చూస్కోం దాంలే గురూ."

"అప్పటి విషయం వేరు. ఇప్పటి విషయం వేరు ఇప్పుడు దేశం నిజంగానే కాలి, తగలడ్డి, బూడిదై. బుగ్గై. మసై పోతోందని తెల్సిందిరా. సెంటర్లో ప్రభుత్వం దారుణ్యంగా నిలబడి మనల్ని సపోర్టు చేస్తుంటే మనం ఎక్కువ కంగారు పడక్కరలేదు. అమ్మకొంచెం పీకయిపోయినప్పుడు మనం రాష్ట్రాల్లో గట్టి ప్రభుత్వం పెట్టుకుని ప్రజలు ధర్మంగా న్యాయంగా, నీతిగా ఎవడి స్థానంలో వాడుండేటు చూస్కోవాలి."

"అయితే ఏం సేద్దారనుకుంటున్నావ్ ?"

మనం ఏంచెయ్యాలో కల్లో దేరే చెప్పిందిరా. లక్ష్మీదేవికి చెల్లెలు ఏదనీ దేవి కనబడిందిరా యీతెల్లవారు ఝామున కలలో"

'ఏమంది గురూ'

"దేశం కాలి తగలడి కాష్టమై, బుగ్గై మసై పోతోంది కదయ్యా విక్రమా! మ్లేచ్ఛులు భూపతులు కాగోరుతున్నారు కదయ్యా నడుంకట్టి నాశీలాన్ని రక్షించి, నీ జాతి వార్కి దేవుడిచ్చిన ఆస్తిహక్కులు కాపాడి, ఆచార సంప్రదాయాలను నిలబెట్టవయ్యా. ఎంత కాలమని నీవైరులం చేతిలో నన్నొదిలేస్తావయ్యా? విక్రమా? విక్రమా లేవయ్యా" అని అంతర్ధానమైందిరా.

మ్లేచ్ఛులు భూపతులు కాగోరుతున్నారటనా, అంటే మాల మాదిగలు నోరిప్పుతున్నారనా గురూ. నీ వైరులంటే ఎవ్వరు గురూ? ఇన్నాళ్ళుగా వారి హయాంలో మనం బాగానే ఎదిగాంకదయ్యా. మనం పొలాలేమీ పోగొట్టుకోలేదే! మన ఆదర్శాలకు అనుగుణంగా నోటు చేత నోటు పుట్టించాం. నలుపే తెలుపుగా తెలుపే నలుపుగా కోటానుకోట్ల యిలవ ఆస్తులు పూయించాం, కాయించాం. అరితేరిన తెలుగు బారులుగా, కరుణ కల్గిన ఆంధ్ర భక్తుడిగా, దేశజ్యోతిగా గుర్తింపు సంపాదించాంకదా. శత్రువులే పేనోళ్ళ, [illegible] వైరులెవ్వరయ్యా?"

"అరవై నాలుగు కళలున్నాయ [illegible] అందులో రాజకీయమనేది అగ్ర [illegible] బ్రదర్. ఎంత డబ్బు సంపాదించినా, ఎన్నికోట్ల నోళ్ళ పొగడ్త అందినా రాజకీయ చదరంగంలో సపేటగాళ్ళ ఆట కట్టించి, ఓడించి, స్థానభ్రష్టం చేయిస్తేనే కాని కళాకారుడు కాడు ఎవడూను. మరొక్క విషయం గుర్తుంచుకో. కౌరవ రాజ్యంలో కురుమిత్రులకూ, పాండవ రాజ్యంలో పాండవ హితులకూ నిచ్చెన లెక్కే అవకాశం కల్గుతుంది. సమితిగాళ్ళందరూ సజాతులవుతారనుకో మాకు బ్రదర్. ఇంకోవిషయం. మన జ్ఞాతుల ఆధ్వర్యంలో వాళ్ళ ఇంటి కరువు, బట్ట కరువు, తిండి కరువు తీరవని ప్రజలకి అర్థం అయిపోయింది. అందుకేవాళ్ల విప్లవ శంఖాలు ఊదేస్తున్నారు. మనం మాట్లాడకుండా వుంటే వాళ్ళూ మనం అని చూడకుండా ఉన్నోళ్ళందర్నీ ఊడ్చేస్తారు. కనకనే దుర్యోధన పాత్రధారుడికి వేషం మార్చి ధర్మరాజు పాత్ర వేయించాలి. నువ్ చెయ్యాల్సిన పనేంటంటే ... అందరికి ఫోన్లు చేసి రేపొద్దున్న తెల్లారకట్ల 4 గంటల 43 నిమిషాలకి మన ద్రాక్షతోటలోని బంగళాలో సమావేశం అని చెప్పు' అని వయసుమళ్ళిన ఏనుగులాగ నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ తిరిగి తమ చలువ మందిరంలోని హంస తూలికాతల్పంమీద పరుండడానికి వెళ్ళిపోయారు శ్రీ విక్రమ వర్మగారు.

విక్రమ వర్మగారు ఆంధ్రమాతకు అనుంగు బిడ్డలు. కృష్ణానదీ తీరానగల పాతిక ముప్పయి గ్రామాలందున అనేక పేర్లతో వారికి మూడు నాలుగువేల సుభిక్షమైన పల్లపునేల వున్నది. వారి తాత ముత్తాతలు, తండ్రుల కాలం నుండి గ్రామాధికార్ల కులం కావటం వలన నాధుడు లేని బీడుపొలాలంటూ కొంత, ఏదో పదో పాతికో రూపాయల అప్పుకై తాకట్టుగా పెట్టి, ఆ చిరుత అప్పుకూడా తీర్చలేక నెత్తిన చెంగు వేసుకుని ఊళ్లొదిలి పట్టణాలకు తరలిపోయిన చిన్న, చితక రైతుల పొలాలనీ చేర్చి చేర్చి విక్రమవర్మవారి హయాముకు వచ్చేనాటికి ఓ మూడువేల మాగాణి, ఓ రెండువేల మెట్ట అప్పగించారు. విక్రమవర్మగారు స్వతంత్ర భారత అభివృద్ధి యజ్ఞంలో పాల్గొని, కాంట్రాక్టులు చేసి, లైసెన్సులు సంపాదించి ఇనుము, రాగి, అల్యూమినం కీ రోలింగు ఫ్యాక్టరీలు, అడవిలో కలప కొట్టుకువచ్చే వ్యాపారం వంటి వ్యాపారాలు చేసి పొలాలను పెంచడంతోపాటు తెలుగునాట నాల్గుదిశలా గల పట్టణాలలోను నగరాలలోను అభ్యుదయ చిహ్నాలైన సినిమాహాళ్ళు, హోటళ్ళు, ఎరువుల ఫ్యాక్టరీలు, సిమెంటు ఫ్యాక్టరీలు, సినిమా డిస్ట్రిబ్యూషను కంపెనీలు కట్టించారు. పెట్టించారు. ఆయనగారికి మన సైననాడు అభిజ్ఞాన శాకుంతలంగాని, భట్టి విక్రమార్కీయంగాని కన్యాశుల్కంగాని నాటకాలు కట్టేవారు. అంతేకాక సొంతంగా కొన్ని సినిమాలు తీశారు. వాట్లో వేషాలు వేశారు. వారు చేసిన సత్కార్యాలన్నిట్నీ గుర్తుంచుకొనేట్టుగా అనేక బిరుదులుకూడా సంపాదించారు. వర్మగారు స్వతంత్రంతోపాటు వృద్ధులవుతూ వచ్చారు. ఈ నాటికి వారికి రాజకీయ దేవత కలలో కనపడి స్వయంగా ఆంధ్ర దేశాన్ని ఆదుకొమ్మని అభ్యర్థించిన కారణంగా, వయసుతోపాటు పెరుగుతూ వచ్చిన తమ నడుం బిగించారు.

తదుపరి కథాక్రమం ఎలాంటిదంటే

అదో గురువారం. ఆనాడు నవగ్రహాలూ, ముక్కోటి దేవుళ్ళూ, వాళ్ళ భార్యాభర్తలు, బావమరుదులు, తదితర చుట్టపక్కాలూ దీవించిన రోజుగా చెప్పుకోబడ్డ ఓ మంచి రోజు. తెల్లవారకట్ల పక్షులు పాడేవేళ, పూవులు రాలేవేళ, గాలులు ఆడేవేళ, ఆంధ్ర రాజధానిలోనూ గుంటూరులోనూ, తిరుపతిలోనూ, నెల్లూరులోనూ, బెజవాడలోనూ తదితర బలిసిన నగరాలలోనూ - మోతుబరి పట్టణాలలోనూ గల సినిమా ప్రొడ్యూసర్లు కాంట్రాక్టర్లు, ఫ్యాక్టరీ యజమాన్లు, న్యూస్ పేపరు ఓనర్లు, నూరూ ఇన్నూరూ మున్నూరూ పైపై చిలుకు ఎకరాల పొలాలుగల "పేద" రైతుల్లూ, వాళ్ళ బ్రోకర్లూ తాడేదార్లు మొదలైన కొందరు ఆంధ్ర భక్తులందరికీ ఒకే ఘడియల్లో ఒకే రకమైన టెక్నికలరు తెలుగు సినిమా వేషం వేస్కొని రాజకీయ దేవత కలల్లో తెల్లతెల్లని కార్దిగి ప్రత్యక్షమై వాయనలారా, మీదేశం కాలి, రగిలి, బూడిదై మండి తగలడి పోతోందర్రో. రక్షించుకోండిరా" అని చెప్పి భోరున ఏడుస్తూ కారుదిగి ఆకాశంలోకి ఎగిరిపోయింది.

ఆ విచిత్రమైన కల ఏమిటా అని బాగా కన్ఫ్యూజ్ అయిపోతూ వాళ్ళందరూ వెంకటేశ్వర స్వామికి మొక్కుకుని యధాప్రకారం శ్రమించి దేశ నిర్మాణం కొనసాగించడం కోసం వాళ్ళ కార్లెక్కి ఫ్యాక్టరీలకీ, ఆఫీసులకీ, స్టాక్ మార్కెట్లకీ, సినిమాలు తీసే స్టూడియోలకి వెళ్ళిపోయి బాగా పన్చేసేస్తున్న సమయంలో విక్రమ వర్మగారి బ్రదర్‌గారు పంపించిన, చేయించిన, చేసిన తంతులూ ఫోనుకాల్సూ అందడం మొదలెట్టాయి. "దేశం సీరియస్ ... స్టార్ట్ యిమిడియట్లీ..." అంటూ వర్మగారు నిర్ణయించిన సమయంలో ద్రాక్షతోటలోని బంగళాకి చేరమని ఆదేశించాయి ఆ సందేశాలు.

'దేశం కాలి, రగిలి, బూడిదై, బుగ్గై పోతోంది" అన్నారు వర్మగారు.

"అలాగనే విన్నాం. మీ కబురు అంద

గానే వచ్చేశాం" అన్నారు టొబాకో బారను రంగనాథుడు.

"నే వచ్చిన దార్లో ఎక్కడా మంటలు కాని, మసి కాని కన్పించలేదే. దేశం నిజంగానే మండుతోందంటారా వర్మ గారూ? పోయినేడాది తెలుగు ప్రొడ్యూసర్లు నూట తొంభై సినిమాలు తీశారు. వాటిలో నూటికి పైగా నూర్రోజులాడాయ్. నిరుడుకంటే యీనాడు మూడుకోట్ల సిగరెట్లు ఎక్కువమ్ముడయ్యాయ్. పేదోళ్ళు కాల్చే వెరైటీలమీద ఎక్సైజు తగ్గించినప్పటికీ అవి పాతరేటుకే అమ్మడంవల్ల లాభాలు పెరిగేయేకాని తరగలేదు. జనతా క్లాతు అమ్మకాలకి పదిరెట్లు మాన్‌మేడ్ యారన్ చేయచ్చనడంతో బట్టల యాపారం కూడా బాగానే జరుగుతోంది. ఇక స్టాకు మార్కెట్టు సరే బుల్లిష్‌గానే ఉంది. విదేశాల్లో మనోళ్ళు ఎక్కువైన కారణంగా నంబ్రబటుని ఫారిన్ కరెన్సీలోకి మార్చి తెలుపు చెయ్యడం మరి కొంచెం సులువుగానే అవుతోంది. ఇక మన తెలుగు రైతులు పండించే గింజల మీద ప్రైస్ కమీషనోళ్ళు రేట్లు పెంచతానే ఉన్నారు. ఇంకా పెంచచ్చనుకోండి నష్టం లేదు. మన రాష్ట్రంలో బీరు తాగేవోళ్ళ నంబరు పెరిగిందాన మరో మూడు బీరు ఫ్యాక్టరీలు కట్టిస్తున్నాం. ఇవన్నీ చూస్తుంటే మనం మరీఅంత చెడిపోయినట్టు తోచటం లేదు. ఎందుకని తమరు దేశం కాలి మగ్గి మసై పోతోందంటున్నారో సెలవిస్తే మనోళ్ళందరూ యినాలనుకుంటున్నారు" అన్నారు ప్రొడ్యూసరు రాఘవయ్య.

"వర్మగారు యిషయాలు శెలవియ్యాలనేకదా తవర్ని రమ్మన్నది. ఇక యినండి" అన్నాడు బ్రదర్.

వర్మగారు లేచారు. తల అటూ యిటూ తిప్పి, నవ్వు నవ్వి రెండుచేతులూ జోడ్చి నమస్కరించి ప్రసంగం మొదలు పెట్టారు.

"సోదరులారా, ఆంధ్రమాత ముద్దుబిడ్డలారా సాటి దేశభక్తులారా, అలనాడు పలనాడులో, నాడు కాకతీయుల నాడులో తొల్లి విజయనగర కాలపు వైభవంలో, శాలివాహన రాజుల కాలంలో ఆంధ్రుడి కీర్తి అఖిల ప్రపంచానికి తెలిసింది. ఈ నాడు తెలుగువాడి వెలుగు ఉత్తరాన ముసిరిన మబ్బుచాటున మరుగున పడింది. ఆంధ్రుడున్నాడనే విషయమే ప్రపంచానికి ఎరుకలేదు. మా వంశం కాకతీయుల నాటినుండి దేశభక్తికి, త్యాగ నిరతికి, సేవానురక్తికి పేరెన్నికగన్న వంశం. ఆ విషయం మీకు తెలుసు, ప్రజలకు తెలుసు. అలాగే మీ మీ వంశాలు కూడాను. అయితేనేం యీనాడు మనం చరిత్ర హీనులం! ప్రతిష్ఠ లేనివాళ్ళం. ఎందుచేతనో తెలుసా? తెలుసా? తెలుసా? తెలుసా?' ఆవేశంతో అరిచారు వర్మగారు. సభలో ఒక్కరూ మాట్లాడలేదు. ఆ విషయం ఎవ్వరికీ తెలీదని వర్మగారు తెలుసుకుని యిలా అన్నారు.

"నేడు మన తెలుగువారు వాయక హీనులైనారు కనక. నాటి తెలుగువాడు నేసిన దుస్తులు అగ్గిపెట్టెలో పెట్టగలిగేవాడు. నేడు పెట్టలేకున్నాడు. నాటి ఆడబిడ్డ రుద్రమ్మ యుద్ధరంగాన ఉత్తుంగ తురంగమెక్కి కదన కాహళ ఘోషయై భీకర హూంకారమై ఎక్కడి కుత్తుకలక్కడ ఉత్తరించి ప్రళయ రుద్రుని పార్శ్వమై, క్షత్రియై కరవాలమై, బల్లెమై శూలమై కాగడై కాల్చి కాల్చి వేల్చి వేల్చి వేటాడిన వీర నారీమణి. ఈనాడు మన ఆడవాళ్ళు ఒంటరిగా వీధిలో అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. మన చిరుత తెవ్వరికీ ఆ రుద్రమ్మ చరిత్రే తెలీదు. నాటి విజయనగరం వీధులలో మణులు, మాణిక్యాలు, వజ్రాలు, వైఢూర్యాలు, మరకతాలు, ఇంద్రనీలాలు నేటి మన తెలుగుదేశంలో కట్టెల కొట్లో వల్లా అరవల్లా తూచే కాటాలవంటి కాటాలలో వేసి అమ్మితే స్త్రీలందరూ గోనె సంచులలో ఎత్తుకుని భుజాన వేసుకుని ఇళ్ళకెళ్ళి రాగి ఇత్తడి వెండి బంగారాలలో తాపడం చేస్కుని, భుజాలకూ, నడుములకూ, చెవులకూ, ముక్కులకూ కాళ్ళకూ, వేళ్ళకూ వేసుకు తిరిగేవారు. బంగారం పొదిగిన మంచాలలో నిద్రించేవారు మన స్త్రీలు, వారి భర్తలు. ఈనాడట్టి జాతి స్త్రీలు ఏరి? ఏరి సోదరులారా ఏరి? వారెక్కడ? [illegible]

"జాతికిరోజు గ్రహణం పట్టిందయ్యా. ఎంత మాగాణి కావాలంటే అంత మాగాణి సొంతం చేసుకుని దున్నుకునేవారు ఆనాటి తెలుగు రైతు. ఈ నాటి తెలుగురైతు దుస్థితి మీరెరుగరా? ఏనాడో రాబందుల శాసనాలు వచ్చి పొలాలు తన్నుకు[illegible]న్న భయంలో వణుకుతు[illegible] ధాన్యాగారాలు నింపుకుని ధర [illegible]రోజున అమ్ముకోవచ్చునావాడు [illegible] దుర్యోధన దుశ్శాసనతుల్యులైన [illegible] అంశ ప్రకారం స్వంత చేతు[illegible] పండించిన పంటలు ఇచ్చిన ధర[illegible] తెగనమ్ముకోవాలి. మన జాతి జ్యోతి [illegible] తెలుగు రైతు. ఆనాడు గ్రామ[illegible] దేముడి శాసనాన్ని ధిక్కరించని [illegible] రివాజుల్ని పాటించి, నీతి ధర్మాలకు కట్టుపడి ఎవ్వడు బట్టలుతకాలో వాడుతికి ఎవ్వడు పీనుగులను మొయ్యాలో వాడు మోసి, ఎవ్వడు క్షవరాలు చెయ్యాలో వాడు చేసి, ఎవ్వడు ఊరిచివర రమ్యమైన కుటీరాలలో వుండాలో వాడు వుండి జాతి జాతి అంతా దేముడి ప్రీత్యర్థం బ్రతికిన రోజులవి. నేటి దుస్థితి మీరెరుగరటయ్యా — "ఈ దురవస్థ కొనసాగడానికి వీలు లేదు. తెలుగు జాతికీనాడు చైతన్యం కావాలి. జాతి మనసుకు, శరీరానికి పట్టిన మబ్బులు పటాపంచలు కావాలి. అందే జాతికి కొత్త నాయకులు కావాలి. మీరంతా ముందుకు రావాలి. విప్లవం విచ్చుకోవాలి. విప్లవం రావాలి. అలా జరిగిన రోజునే మనకు కలలో కనపడి ఆదేశం యిచ్చిన తెలుగు తల్లి సంతోషిస్తుంది. కలిసి అందాం రండయ్యా. విప్లవం....వర్ధిల్లాలి,





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With:
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

విప్లవం వర్ధిల్లాలి, వర్ధిల్లాలి ... వర్ధిల్లాలి మన విప్లవం వర్ధిల్లాలి ..." విప్లవవర్మ వర్ధిల్లాలి" అనే కేకలతో హాలు దద్దరిల్ల సాగింది. ఆ సమయంలో విప్లవ వర్మ గారు సంకేతం చేసి, మళ్ళీ యిలా అన్నారు"

"ఈనాడొక మహత్తరమైనరోజు. జాతి చైతన్యమొందినరోజు. కొత్త సూర్యుడు ఆకాసమెక్కిన రోజు. తెలుగు విక్రమం మరోసారి పంజా విసిరినరోజు. క్షుద్రులు, నీచులు స్వార్థంకోసం దేశాన్ని తెగనమ్ముకోడానికి కాని, జాతి గౌరవాన్ని ఢిల్లీ దర్బారులో బట్టవిప్పి దండెంమీద ఆరబెట్టడానికిగాని వెనుకాడని నీచ నాయకుల పీచమడచేందుకుగాను తెలుగుతల్లి పిలుపందుకుని తెలుగు విక్రములు పదగెత్తిన రోజు. మనముందు కార్యక్రమం గూర్చి చర్చించుకుందాం. మూడు వర్కింగ్ కమిటీలుగా విడిపోయి ఉద్యమ ప్రణాళికను తయ్యారు చేసి సన్నాహం కావాలి."

"ఈ ఉద్యమానికి ఎంత ఖర్చవుతుందంటారు?" అన్నారు రాఘవయ్య. 'ఐదు కోట్ల రూపాయిలు కావాలి' అన్నారు వర్మగారు. "సందేహించద్దు రాఘవయ్యా మనోళ్ళలో ఈ తరహా విప్లవం తేగల్గినోడు మరోడు లేడు. తలూపెయ్" అన్నాడు రాఘవయ్య చెవిలో రహస్యంగా రంగనాథుడు రాఘవయ్య తలూగింది.

"రక్తాన్ని ఉడుకెత్తించే డైలాగులు రాయగలోళ్ళు, విప్లవ గీతాలు రాసే కవులు మనోళ్ళలో ఎవ్వరెవ్వరున్నారో వాళ్ళని వెతికి వెంటనే పిలిపించాలి" అన్నారు విక్రమవర్మగారు.

"దేశం సీరియస్... స్టార్ట్ ఇమ్మీడియట్లీ" అంటూ మరికొన్ని టెలిగ్రాములు పంపించాడు బ్రదరు.

ఆ మర్నాడు విక్రమ వర్మగారు శ్రీకృష్ణ దేవరాయలు వేషం వేసుకుని తీసిన ఫోటో ఒకటి అచ్చేసి ఈ క్రింది విషయాలు ప్రచురించారు పత్రికలలో.

"తిరుగులేని తెలుగు నాయకులు, పేరెన్నిక గన్న తెలుగు సాహిత్య, సంగీత నృత్య కళాకోవిదులు, నిస్వార్థంగా పరిశ్రమించి నెల్లూరు, తిరుపతి, గుంటూరు, ఒంగోలు హైద్రాబాదు, వరంగల్లు, కడప చిత్తూరు లాంటి నగరాలలో రకరకాల పరిశ్రమలు స్థాపించి తెలుగు శక్తికి పారిశ్రామిక కండల నిచ్చినవారు, లెక్కకు లేనన్ని చలివేంద్రాలు, ఆస్పత్రులు, గోశాలలు, సత్రవులు, దేవాలయాలు స్వంత డబ్బుతో కట్టించిన అపార కృపా సంపాతుడు శ్రీ విక్రమ వర్మగారు. తెలుగునాట చెలరేగుతున్న దుస్థితికి మనసు చెదిరి, రాజకీయ విప్లవ శంఖం చేతపూని తెలుగు చైతన్యానికి తిరిగి ఊపిరి పోస్తున్నట్లుగా తెలియ వస్తోంది. శాలివాహన వంశానికి చెందిన వీరు శ్రీకృష్ణదేవరాయని వంశం వరకు ఎడతెగని రాచరికపు బాధ్యతలను నిర్వర్తించినట్లు, ఆ తర్వాత అజ్ఞాత వంశాలలో పుట్టినా కూడా ప్రజల మధ్య చైతన్య కవులుగా వైతాళికులుగా మసులుతూ ఈనాడు రాసున్న విప్లవానికి పునాదులు వేస్తూ వస్తున్నట్లుగా ఈ మధ్యనే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో "చరిత్ర నాది" అనే విషయంమీద పరిశోధన చేస్తున్న ప్రపంచ విఖ్యాతులైన తెలుగు ప్రొఫెసరు చిరంజీవి మున్నుడిగారి ద్వారా తెలియ వస్తోంది. ఈ సందర్భంలో విక్రమ వర్మగారి త్యాగాన్ని గుర్తిస్తూ కొనియాడడం కోసంగా తెలుగు దేశంలో నూరు నగరాలలో ఒకేరోజున సన్మాన సభలను ఏర్పాటు చేసేందుకు బీదప్రజల నాయకులు, దేశసేవలో కాకలు తీరిన వ్యవసాయ వాణిజ్య పారిశ్రామిక ప్రముఖులు కలిసి నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. శ్రీ విక్రమ వర్మగారి తెలుగు ఆత్మను, చారిత్రాత్మక వ్యక్తిత్వాన్ని ప్రజలందరూ దర్శించేందుకు గాను వారు వేసిన వేషం వేస్కోకుండా కృత త్రేతా ద్వాపర యుగ పురుషులుగానూ, శాలివాహన కాకతీయాదికమైన తెలుగు రాజవంశాల దిగ్దిగంతాల వెల్గించిన పాలకులుగాను ప్రజలముందు రేపు సభలలో ప్రత్యక్షమై మన సన్మానాల నందుకుని కొడిగడుతున్న తెలుగు వైభవాన్ని పునరుద్ధరించేందుకు వారు ప్రతిష్ఠింపనున్న రాజకీయ విప్లవం గూర్చి వివరిస్తారు."

మర్నాడొచ్చింది. ప్రజలు తండోప తండాలుగా ఆ నూరు నగరాలలోనూ సన్మాన స్థావరాల చుట్టూ క్రిక్కిరిసి పోయారు. వాళ్ళతోపాటుగా భూమి పుట్టిన దాదిగా భూమ్మీద జరుగుతున్న జీవిత నాటకాలను తిలకిస్తున్న సూర్యుడుకూడా తీవ్రమైన ఆసక్తితో అన్నిచోట్లా హాజరయ్యాడు.

విక్రమ వర్మలాగా అదే ఒడ్డూ పొడుగూ వున్న నూరుమంది వ్యక్తులు ఒక్కో నగరంలో ఒకో వేషం వేసుకుని వచ్చారు. రాముడుగా, కృష్ణుడుగా, శివుడుగా, బ్రహ్మగా, బలరాముడుగా, రాణీ రుద్రమాంబగా, పార్వతిగా, లక్ష్మిగా, సరస్వతిగా, గణపతిగా, హనుమంతుడుగా, శక్తిగా, కాళిగా, రాజరాజ నరేంద్రుడుగా, శ్రీ విజయుడిగా, శ్రీకృష్ణ దేవరాయనిగా ... నూరుచోట్ల నూరు వేషాలు వేస్కొని వచ్చిన విక్రమవర్మ గ్రూపులు హారతులందుకొని, వేదమంత్రాల దీవెన లందుకుని యిలా ప్రసంగించారు.

"ప్రపంచాత్మనైన నేను, ప్రపంచమంతా గాలించి గాలించి ఎన్ని అవతారముల నెత్తినా, ఎన్ని జన్మల నెత్తినా, తెలుగునేలనే నా తల్లిగా కోరుతూ వచ్చాను అనాదిగా పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను బాణాలతోనూ, ఖడ్గాలతోనూ, చక్రాలతోనూ, నా కోరలతోనూ తలపైగల కిరీటాలతోనూ, వందిన మెరిసే దుస్తులతోనూ, మంత్రాలతోనూ, పూజలతోనూ ఖండిస్తూ వచ్చాను. అన్యాయాలు పెరిగి, అనాథలకు ఆశ్రయం కరువైనప్పుడల్లా నేను అవతారముల నెత్తుతూ వస్తున్నాను. ఈనాడు నా ప్రియతమ తెలుగు


Century 21®

REALTOR® MLS

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*



**LAKSHMI VADAPALLI, M.D.**

ANNOUNCES THE OPENING OF HER OFFICE

For

**INTERNAL MEDICINE**

**AND**

**DIABETES**

at

1950 Highway 27

NORTH BRUNSWICK, NEW JERSEY 08902

Office Hours By Appointment

**Telephone (201) 821-0873**

నాడులో బాధాజ్వాలలు రగిలి పోతున్నాయి. పేదప్రజలకు యిళ్ళు లేవు. తిండి లేదు, బట్టలేదు. నీరులేదు. శుభ్రమైన గాలికి కరువు, బడుగు రైతులకు పొలాలు లేవు. పల్లెలు భోరున ఏడుస్తున్నవి. అందుకే నేనీ రాజకీయ యజ్ఞం తలపెట్టాను. మన జాతి నాయకులు అధికారంలో వుండేనేగాని, తెలుగు పౌరుషం బుస్సున బుసలు కొట్టేనేకాని, తెలుగు రైతులు నిర్బంధాలు తొలగించు కుంటేనే కాని, తెలుగు వనితలు ఉద్యోగాస్థులలో పురుషులతో సమానంగా గుర్తింప బడితేనే కాని, తెలుగు పరిశ్రమలు పెట్టిస్తేనేగాని తెలుగునాడు మళ్ళీ బంగారాన్ని పండించదు. అందుకే నేను మనందరికోసం, మన ఆడపడుచులకోసం, మన చిన్ని చిన్ని బుడతలకోసం, మన పండు పండు ముసళ్ళకోసం, మన యువతకోసం, మన భవిష్యత్తుకోసం యీ యజ్ఞం తలపెట్టాను. ఇందుకు మీ ఓట్లే మనకున్న సమిధలు. ఈ విప్లవం వచ్చిననాడు తెలుగు గొంతు అమెరికాలో కూడా వినపడుతుంది. తెలుగు గోదావరి, తెలుగు కృష్ణ, తెలుగు పెన్న తిరిగి మనగొంతులు తడుపుతాయి. తెలుగు హృదయం పులకలెత్తి పోతుంది. పేద ప్రజల తరపున నేనున్నంతకాలం వారు రక్తారుణ విప్లవంతో ప్రాణదానం చేయవలసిన పనిలేదు. వారి తరపున నేను నిలిచి పోరాడుతానని హామీ యిస్తున్నాను" అని విక్రమ వర్మగారు, వారి నకళ్ళు అన్నిచోట్లా సన్మాన సభలు జరిపించాక డెమాక్రసీకి ఆయువు పట్టులాంటి ఎన్నికలు జరిగాయి. విక్రమ వర్మగారు తెలుగునాట పట్టాభిషేకం చేయించుకున్నారు. ఆ పిదప వారు చేసిన ఎన్నికల వాగ్దానాల మేరకు కొన్ని విప్లవాత్మకమైన సంస్కరణలు చేశారు. వాటి వైనం ఎలాంటిదంటే ;

బాగా ప్రగతి చెందిన పశ్చిమ దేశాలను, ముఖ్యంగా అమెరికా వారిని ఉదహరిస్తూ, తెలుగు రైతును అభ్యుదయ మార్గాన పోకుండా అడ్డం కొట్టోన్న భూసంస్కరణ విధానాన్ని తిరస్కరిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం పెట్టి గెలిపించారు. ఢిల్లీ దర్బారుపై దేశవ్యాప్తంగా ప్రతి కూత్రలను సమీకరించడంకోసం ఎర్ర జెండాలిచ్చి తమ అనుచరులను పంపించారు.

ఎలక్ట్రిక్ పంపులు, మోటార్లు ఉన్న ఆసామీ రైతులు మరింత పంటలు పండించడానికిగాను వారికి ఖర్చు తగ్గిందాలి కనక వారికి నీరు, విద్యుచ్ఛక్తి ఉచితంగా దొరికే ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలో వున్న దేవాలయాలన్నిందికి ముఖ్యమంత్రివారు దేముడి ప్రథమ ప్రతినిధిగా నిర్దేశించబడినట్టుగా బిల్లు రాయించి నమోదు చేయించారు. దానికి సాక్ష్యంగా దేముడిచేత పత్రికలలో ప్రకటనలు చేయించారు.

రాష్ట్రంలో ఉన్న పేద అద్దడి తరిగేట్టుగా భగీరథ యత్నం చేసేందుకుగాను, నమ్మకస్థులైన నల్గురు అనుచరుల్ని హిమాలయాలకు పాదయాత్ర పంపించి, రాష్ట్రవ్యాప్తంగా వరుణ యజ్ఞం చేయించారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికిగాను మొత్తం ఉద్యోగాలలో ఉన్నవారికిస్తున్నా జీతాలను మొత్తం ఉద్యోగాలవసరమైన సంఖ్యతో భాగించి వచ్చిన అంకెను కనీస వేతనంగా నిర్ణయించి అందరికీ ఉద్యోగాలున్నట్టుగా ప్రకటించారు. నిరుద్యోగులందర్నీ దరఖాస్తులు వెయ్యమని ఉద్బోధించారు.

పారిశ్రామికులమీద, పెద్ద రైతులమీద సినిమా ప్రొడ్యూసర్ల మీద పన్నులభారం భరించరానిదిగా ఉందని, అందుకే వారికి లాభాలులేక వుత్పత్తిని పెంచటంలేదని అలా రెండుమూడు కమిటీలు ఉటంకించినట్టుగా పేర్కొని, పన్నులు తగ్గించడానికి ప్రజాఉద్యమం ఒకటి కేంద్రం మీదికి నడిపించాలని తీర్మానం విడుదల చేశారు.

విదేశాల్లో ఉన్న దేశభక్తుల్ని వెంటనే దేశం వచ్చి, అమెరికాలో ఉన్న సౌకర్యాలను మించేటట్టుగా రాష్ట్రంలో హాస్పిటల్సు, హోటళ్ళు, బొమ్మలుచేసే ఫ్యాక్టరీలు కట్టించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆ దేశభక్తులు చేస్తున్న త్యాగాల్ని గుర్తిస్తూ వారికి 'తెలుగు దేవత' అనే బిరుదునిచ్చి ఆ బిరుదుతోపాటు ఉచితంగా భూములిస్తున్నట్టు, భవనాలు నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు, విద్యుచ్ఛక్తి, నీటి సదుపాయం ఫ్రీగా యివ్వాలనే ఉద్దేశంతో వున్నట్టు ప్రకటించారు.

రాష్ట్రంలో ముష్టివాళ్ళందరికి రిజిస్ట్రేషను పద్ధతి ఏర్పాటుచేసి, లైసెన్సు ఫీజు ముష్టిపన్ను చెల్లించాలని ఆదేశాలిచ్చారు. ఈ విధంగా అడుక్కునే వృత్తిని రూపుమాపదల్చుకున్నట్టు ప్రకటించారు.

రాష్ట్ర ట్రెజరీ లోటు భర్తీ చేసేందుకు సెంటరు ఓవరు డ్రాఫ్ట్ ఇవ్వనన్నదని, రాష్ట్రప్రజలు వారానికి రెండురోజులు భోజనం మాని పొదుపు చేయాలని, రాష్ట్ర పౌరుషాన్ని యీ విధంగా అవమానించినందుకు సుప్రీంకోర్టులో కేసు పెడ్తున్నామని ప్రకటించారు.

ఈ విధంగా ఎన్నో ఎన్నెన్నో జాతి జాతి పులకరించే మార్పులు.

"మనం తెచ్చిన మార్పు చారిత్రాత్మకం అని గుర్తిస్తూ రాష్ట్ర ప్రజలు రోజుకోచోట సన్మాన సభల నేర్పాటు చేస్తున్నట్టుగా పేపర్లో రాయించి, బొమ్మలు వేస్తూండు. ప్రజలు మగతనుండి లేచేటయిమొస్తే మళ్ళీ మన జ్ఞాతులు మరో విప్లవపక్షం పెట్టి మనం చేసిన చట్టాలు తొలగిస్తే అది మరో విప్లవం. ఈ విధంగా మన విప్లవం తర్వాత వాళ్ళ విప్లవం తర్వాత మన విప్లవం తర్వాత ..." అంటూ గట్టిగా నవ్వారు వర్మగారు.

"ఇలా ఎంతకాలం బ్రదర్ ?"

"మనంకూడా అమెరికా అయిపొయ్యే వరకూ"

"ఒకే భూమ్మీద రెండు అమెరికాలకు చోటుంటుందంటారా గురూ ?"

ఆశ్చర్యంగా చూశారే కాని జవాబు చెప్పలేదు వర్మగారు. ●


# You have a friend

SERVICES OFFERED



INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## FOR YOUR EVERY BANKING NEED

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

# ఉగాది కార్యక్రమం - సమీక్ష

ఈసారి ఉగాది తెలుగు కార్యక్రమం కార్యవర్గ సభ్యుల ఉత్సాహ ప్రోత్సాహాలతో ఒక వింత శోభను సంతరించుకున్నది. కార్యక్రమ ఉపోద్ఘాత పరిచయం శ్రీ మహేష్ సలాడిగారితో ప్రారంభం కావ, సందర్భ శుద్ధిగా వుంది.

శ్రీమతి ప్రభ రఘునాథ్ సుశ్రావ్యమైన ఒంపు సొంపులలో జలతరంగిణి లా సాగిన ప్రార్థనా గీతం "తెరతీయరా, తిరుపతి దేవరా" అన్నది కొంత సేపు కొబ్బరి నీరులా మధురంగా వుంది.

శ్రీమాన్ వేదాల రంగాచార్య స్వామిగారి పంచాంగశ్రవణం వైవిధ్యంగా వుండి పంచాంగ వివరణ ప్రశంసనీయంగా ఉన్నది. వారి నిస్వార్థ సేవలను సంఘం తరుచుగా వినియోగించుకుంటే బాగుంటుందనిపిస్తున్నది.

కార్యక్రమంలో వినూత్నంగా ప్రవేశపెట్టిన అంశం, "ప్రశంసా బహూకరణ - ప్రదాతలు - అధ్యక్షులు శ్రీ జొన్నాడగారు. - స్వీకృతులు శ్రీ తంగిరాలగారికి అభినందనలు. వీరి నిర్విరామ, నిష్కళంక సేవలను గుర్తించి ప్రశంసించడం వారికి క్రొత్త ఉత్సాహాన్నిస్తూ మరింత బాధ్యతను కూడా అప్పగిస్తూ ముమ్ముందు ద్విగుణీకృత శక్తితో గౌరవాన్నందించిన తెలుగుల మన్ననలను పొందాలని ఆశిస్తున్నాను.

నృత్య కార్యక్రమాల్లో పిల్లలందరూ వారి వయస్సుకు మించిన శక్తిని, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. పిల్లల కోసం - పిల్లల చేత చక్కని అంశాలను అందింపజేసిన కార్య నిర్దేశకులు అభినందనీయులు.

లలిత సంగీతం అందించిన భవాని, రామారావ్ పెమ్మరాజు అభినందనీయులు. వారికి ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహింపజేస్తే బాగుంటుంది.

MORRIS COUNTY TELUGU స్నేహితుల్లల సందేశ పూర్వకమైన నాటిక 'వెర్రి గారాబం' - వారి శక్తికి మించిన ప్రయత్నం. అయినా ఘటికులనిపించుకున్నారు.

కార్యక్రమంలో మరో ముఖ్య అంశం 'కలిపురుషుడు' నాటిక. ఒక ప్రత్యేక ప్రయోగం. పౌరాణిక ప్రధానఘట్టాలతో నాటకమేయడం ఒక challenge. అయినా భేష్ అనిపించుకున్న వారు మన వారు. రకరకాలయిన వేషాలతో, సెట్టింగులతో పాల్గొన్న వారందరూ తమ సహజ నటనా కౌశలంతో నాటకకు అందాన్ని, జీవాన్ని ఇచ్చారు.

ఇక్కడో ముఖ్య విషయం:- అన్ని విధాలా అందంగా ఉండి ఉరకలు వేస్తున్నట్లున్న నాటకకు (Technical) బద్ధకం వచ్చింది. అది శివుని డైలాగులు వినబడకపోవడం. అందుకు కారణం వారికి MIKE పెట్టకపోవడం. ఇందుకు శ్రద్ధవహించకపోవడం నిజంగా శివుడికి గరళం మింగినట్లైంది. అయినా ఆయన ఏ ఒక్కరు ఊహించని తీరులో శివతాండవం చేసి శివత్వాన్ని నిలబెట్టుకున్న గడుసరి. నృత్యాన్ని నిర్వహించి, నిర్దేశించిన శ్రీమతి మంగిపూడి అరుణ గారికి కూడా ఈ కీర్తి వర్తిస్తుంది.

మిగిలిన కార్యక్రమం ఎంతో రమ్యంగా వుండి అందర్నీ అలరించింది. ఉటురర్రాత్రి, పసందైన పలురకాల పిండివంటలతో రుచిరుచిగా ద్రాక్ష రసాన్ని అందించిన అమ్మలకు అభినందనలు.

ఇట్లు
వేణుగోపాల్ ఈశ్వర్.

(మనకుండే wireless Microphones 4. అక్కడున్న వ్యక్తులు 6. నృత్యం చివర శివుడు అలసి క్రిందపడుతాడు. అప్పుడు మైక్రోఫోను, ట్రాన్స్మిటరు శరీరం మీద వుంటే విరిగిపోయుండేవి, అతనికే పైగా దెబ్బలు తగులుతాయేమోనన్న భయంతో ఆ నటకులు, దర్శకులు ఉరితోనూ చర్చించే నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆ.క.స.

## ఒక అభిప్రాయం: 

మొట్టమొదటి సారిగా జిగులుగొలిపే దుస్తులతో, కిరీటాలతో, రంగురంగుల సెట్టింగులతో కూర్చబడిన "కలిపురుషుడు" నాటిక బ్రహ్మాండంగా వుంది. నటులందరూ ఒకరికొకరు తీసిపోకుండా నటించారు. యమధర్మరాజుగా శ్రీ సత్యనారాయణ, చిత్రగుప్తునిగా శ్రీ ఏ.ఎస్. రావు, విష్ణుమూర్తిగా శ్రీ యర్రగుంట్ల రఘునాథరావు, శివుడిగా శ్రీ లక్ష్మీనారాయణ, బ్రహ్మగా శ్రీ రమణారావు, కింకరుడిగా శిరీష్ భాగవతుల నాటకను రక్తి కట్టించారు. ముఖ్యంగా వారి మేకప్పులకు తీసుకున్న శ్రద్ధ, పడిన శ్రమ ఫలితాలనిచ్చాయి. ముమ్మందు ఇన్నో నాటకలను ప్రదర్శించగలరని ఆశిస్తూ ______ ఒక సభ్యురాలు.


**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ SPECIAL SALES §§§§§

is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

**WE DELIVER THE BEST IN THE BUSINESS!**

SPECIAL SALE ON DEMO UNITS | LATEST IBM-PC AT IN STOCK

Hayes IBM HERCULES EPSON jr. PGS apple AMDEK COMPAQ QUADRAM CORPORATION OKIDATA WANG

(Our prices are the lowest in New York)

**DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!**

We Will Write Programs To Meet Your Business Needs.

PERIPHERALS: • MONITORS – all brands • PRINTERS • DISK DRIVES • MODEMS

SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY

**DATAGURU**

75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100

## ప్రప్రథమ అధ్యక్షుని ప్రశంసా పత్ర బహుమతి ప్రదానము

## గ్రహీత: శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణ గారు



గత ఏప్రిల్ 4, 1987 ప్రభవ నామ ఉగాది ఉత్సవముల సందర్భముగా తెలుగు కళా సమితి నూతనంగా ప్రవేశపెట్టిన అధ్యక్షుని ప్రశంసాపత్రము, బహుమతి మన సంఘ జీవిత సభ్యులు, మన తెలుగు జ్యోతి సంపాదకవర్గ సభ్యులు శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణ గారికి మన అధ్యక్షులు డా. జొన్నాడ రామకృష్ణ గారు బహూకరించారు. మన మధ్యవుంటూ, మన సంస్కృతీ సారస్వతముల వికాసానికి స్వచ్ఛందంగా సేవ చేస్తున్న వ్యక్తులను గౌరవించటమే ఈ బహుమతి ఉద్దేశ్యం. ఈ వ్యక్తి ఎంపిక అధ్యక్షులే, పదిమంది అభిప్రాయములను సేకరించి, నిర్వహిస్తారు. ఈ సంవత్సరం శ్రీ జొన్నాడ గారు తమ తరఫున $100 నగదు బహుమానము కూడా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో మచిలీపట్నంలో శ్రీ తంగిరాల పురుషోత్తము, శ్రీమతి తంగిరాల లక్ష్మీసౌభాగ్యం దంపతులకు జన్మించిన శ్రీ లక్ష్మీనారాయణగారు సివిల్ ఇంజనీరింగు చదివి, 1972 వరకూ ఇండియన్ రైల్వేస్‌లో ఇంజనీరుగా పని చేసి 1973 లో అమెరికాకు వలస వచ్చారు. చిన్నతనము నుండి మన పద్ధతులన్నా, సంస్కృతీ సాహిత్యాలన్నా విశేషమైన అభిమానము. పాఠశాల నుండే వివిధ సాంస్కృతిక కార్యక్రమములలో పాల్గొనేవారు. శ్రావ్యమైన కంఠం ఆయన ప్రత్యేకత. గత 14 సంవత్సరములుగా న్యూజెర్సీలో వుంటూ వివిధ కార్యక్రమముల నిర్వహణలో పాల్గొన్నారు. న్యూజెర్సీలో న్యూబ్రన్స్‌విక్ ప్రాంతంలో ప్రారంభించిన తెలుగు స్కూల్లో విద్యార్థులకు నాలుగు సంవత్సరములు బోధన చేశారు. ఇవేగాక విద్యార్థులకు చక్కగా తెలుగులో తర్ఫీదునిచ్చి వారిచే ఇప్పటివరకు ఆరు నాటికలను ప్రదర్శింపజేశారు. తాము కూడా వివిధ నాటికలలోనూ, బృందగానములలోనూ విరివిగా పాల్గొంటూంటారు. తమకున్న సమయములో తమ శక్తిని మించిన సహాయాన్ని పలువురకు అందజేస్తుంటారు. ఆయన శ్రీమతి కనక మహాలక్ష్మి గారు ఆయనకు చేదోడు. ఈ దంపతులకు ఇరువురు పుత్రులు: శ్రీనివాస్, శ్రీకాంత్. ఉత్కృష్టమైన ఈ బహుమతిని పొందినందుకు అభినందిస్తూ, ఇలాగే పదికాలాల పాటు మన మధ్య మన తెలుగు ప్రగతికి సాయపడగలరని కోరుతూ, ఆయనకు భవిష్యత్తులో సకల సౌభాగ్యాలు చేకూరాలని తెలుగు కళా సమితి ఆశిస్తున్నది. —

"ఎందరో మహానుభావులు — అందరికీ వందనములు"

---

[illegible] 1986 [illegible] శ్రీ [illegible] Statue of Liberty Medallion [illegible] TFAS [illegible]


**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**R. V. YERRAMILLI, M.D.**

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE. | 3542 STATE HWY. 27 |
| NEW BRUNSWICK | KENDAL PARK |
| NJ 08901 | NJ 08824 |
| (201) 246-7171 | (201) 297-1707 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**KAMALA ENTERPRISES**
**INDIAN GROCERY STORE**
(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

A FREE UTENSIL FOR PURCHASES OVER $25.
WHILE THE STOCK LASTS.

# శృంగార రసతరంగిణి

ఉద్ధచ్ఛో పి అఇ జలం జహజహ విరలంగులీ చిరం పహిఓ!
పావాలి ఆ వి తహతహ ధారం తణు ఇం పి తణు ఏఇ!!

(శాలివాహన సప్తశతి)

ఎండలు మండిపోతున్నాయి. చుట్టూ కనుచూపు మేరా కొండలే. ఒక్క పచ్చని చెట్టైనా లేదు-తల దాచుకుందామంటే. ఎడారి కాదు గానీ అది యిసుక నేల. అందుకే వేడెక్కిన యిసుక పాదాల్ని మాడ్చే స్తూంది. పైన ఎండ నడినెత్తిని మలమల మండిస్తూంది.

"ఎంత అవసరమైన పనుంటే మాత్రం
పొరుగూరికి ఈ ఎండలో బయల్దేరవచ్చా!
ఎంత పొరపాటు! ఇంకెప్పుడూ యిలా బయల్దేర
కూడదు"

అతడనుకున్నాడు.

శరీరంలో ధారలై కారే చెమట తప్ప-చూపులకంది నంతలో ఎక్కడా ఒక్క చుక్కైనా నీరు కనిపించటం లేదు. తడియారిన నాలుక పిడచకట్టుకుపోతూంది.

ఈపాటికి ఏ ముసలో ముతకో అయ్యుంటే ఎప్పుడో ప్రాణాలు హరీమనియుండేవి. ఈతడు యువకుడు. బలిష్ఠమైన దేహం కలవాడు.

చెమటల్లో తడిసి ముద్దైనా ఆ యువకుడు చూపరులకు అందంగానే కనిపించవచ్చు గానీ-అతనికి మాత్రం అది కష్టంగానే వుంది.

అతడు నడుస్తూనే వున్నాడు. అంత ఎండకు వాడినా-అతని ముఖంలో కాంతిరేఖలు తగ్గలేదు.

అతడి కుడి కన్ను అదురుతూంది. కుడి భుజం స్పందిస్తూంది. అసలు తాగడానికి చుక్క నీరైనా

## దాహం

దొరక్క అలమటిస్తూంటె-ఈ శుభ సూచనలేమిటి? "అర్థం లేదు". వాటిపై సహజంగా విశ్వాసం వున్నవాడే అయినా, అప్పటి పరిస్థితి అతని విశ్వాసానికి తెర వేసింది.

అల్లంత దూరంలో ఏదో కనిపిస్తూంది-ఒక పాక కాబోలు. అతని ముఖం చేటడయ్యింది. అడుగులు గబగబా వేశాడు. అది పాక మాత్రమే కాదు. దాహం తీర్చడానికే ఏర్పడిన చలివేంద్రం. నడకలో వేగం పెరిగింది.

"అదిగో హమ్మయ్య!" వచ్చేసింది. ఇందాకా వేగంగానే నడిచాడు. కానీ-తీరా దగ్గర పడ్డాక "ఇక నడవలేనేమో!" అనిపించింది. అయినా తన ఆజ్ఞ లేకుండానే అడుగులు పడిపోతున్నాయ్.

ఆ తీయటి జలధార ఎక్కడి నుంచి పడుతోందో, ఎవరు పోస్తున్నారో ఏమీ పట్టించుకోలేదు. ఆతురంగా ఆవురావురుమని దోసిలి పట్టి-వంగి తాగుతున్నాడు. అలా ఎంతసేపటి నుంచి తాగుతున్నాడో కూడా తనకు తెలీదు. ఇప్పుడు నిజంగా ప్రాణం లేచివచ్చింది.

ఒక్కసారి కళ్ళు పైకెత్తి చూచాడు. ఆకాశంలో కోటి మెరుపులు మెరిశాయి. వందల కొద్దీ చంద్రులు పట్టపగలే నిలిచారు. మల్లెల రాసులు వెలిశాయి-ఆశ్చర్యం!! ఆనందం!! నోట మాట రాలేదు.

ఆ అందాల సుందరి ఆప్యాయంగా నీరు పోస్తోంది. దోసిలిలో నీళ్ళు నిలవకుండా అన్నీ జారిపోయేటట్లుగా వేళ్ళు దూర దూరంగా ఎడంచేసి తాగుతూన్నట్లు నటిస్తూన్నాడు.

రసికురాలే!! గమనించింది కాబోలు. నీటి ధారను మరీ సన్నం చేసింది. అలా ఎంతసేపని చూసుకున్నారో! చూసుకోవడమేమిటి. పరస్పరం చూపులతో యౌవనాలను అందాలను తాగుతున్నారు.

ఇందాకా దాహం పోయిందనుకున్నాడు. కానీ యిప్పుడే పుట్టింది. తన కన్నూ-భుజం-ఈ రెంటినీ చేత్తో తాకుతూ అభినందించాడు.

ఆ యిద్దరి అనురాగానికీ మధ్యన నేనెందుకంటూ సూరీడు వెళ్ళిపోయాడు. రాతిరి వెన్నెల మంచం వేసింది.

మూడుగుల
నాగఫణిశర్మ

విసుగెత్తి ఇంటికి వచ్చిన సుబ్బారావు భార్య రాజ్యంతో "నాకు చెడు వార్తలేమీ చెప్పకు. మంచి వార్త ఏదైనా చెప్పు" అన్నాడు.

"మన ఏడుగురు పిల్లల్లో ఆర్గురికి చెయ్యి విరగలేదండీ !" అంది ఆమె నవ్వుతూ.

**పక్కింటి పాట**

పార్వతమ్మ రేడియోలో పాటలు వింటుండగా ప్రక్కవాటావాళ్ళ పదేళ్ళ వాడి వచ్చి:—

"ఆంటీ మీ రేడియో కొద్దిగా సౌండు పెంచు" అని అడిగాడు.

"ఎందుకురా?" అని ప్రశ్నించిందిఆమె.

"ఏమీలేదు ఆంటీ! మీరు సౌండు పెంచితే మా రేడియో ఆపేస్తానంది మా అమ్మ" అని జవాబు చెప్పాడు.




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Northwestern Mutual Life
The Quiet Company

<u>If you are not happy with your current I.R.A., Keough T.D.A and other retirement investments performances</u> or for new accounts read further and direct your <u>inquiries to me</u>. While no one can accurately predict the future, past performance may be a guide.

The return on NML variable annuity contracts during 1986 was generally very good. Using the current series of Account B contracts as an example, the increase in the accumulation unit values was as follows:

**ATTN: SELF-EMPLOYED**
If you have missed opening KEOGH plan for 1986, you still have time time till April 15 for deduction.
**ACT IMMEDIATEDLY!!!**

ONE FUND PERFORMANCE — ACCOUNT B

| | 12/31/85 thru 12/31/86 | 12/31/81 thru 12/31/86 |
|---|---|---|
| Stock Division | 18.52% | 14.79% |
| Bond Division | 16.49% | 17.27% |
| Money Market Division | 5.11% | 7.81% |
| Multiple Investment Division | 17.23% | 15.20% |

# కుమారి మాల సత్యనారాయణ

(శ్రీమతి అంబికా సుకుమారన్ శిష్యురాలు)

## భరత నాట్యరంగ ప్రవేశము

శనివారం, జూన్ 6,1987, సాయంత్రం 6 గంటలకు
మెటూచెన్ హైస్కూల్, మెటూచెన్, న్యూజెర్సీ లో జరుప
బడుచున్నది. మీరందరూ విచ్చేయ వలసినదిగా కోరు
చున్నాము — శ్రీమతి ప్రతాప్, శ్రీ సత్యనారాయణ
మెటూచెన్, న్యూజెర్సీ:(201) 548-6697

PPRATAP AND SATHYANARAYANA

cordially invite you with family

to attend

**THE BHARATHA NATYA ARANGETRAM**

(Classical Indian Dance Debut)
of their daughter

**M A L A  S A T H Y A N A R A Y A N A**

**AT**

6.00 P.M. on SATURDAY, JUNE 6, 1987 a the Auditorium of METUCHEN HIGH SCHOOL, GROVE STREET METUCHEN, NEW JERSEY 08540. Your presence is greatly appreciated. The artist is the disciple of Mrs. Ambica Sukumaran of East Brunswick, New Jersey.

Directions:
1. From New Jersey Turnpike Exit 10 to Route 287 North to Route 1 North*
2. From Garden State Parkway South to Exit 130 to Route 1 South*,
3. From Garden State Parkway North to Route 287 North to Route 1 North*
4. Routes 287 South or North to Route 1 North*

* On Route 1 North or South take Amboy Avenue Exit towards Metuchen & Plainfields. (Exit comes after Route 287 Intersection when travelling North on Route 1 and after the Menlo Park Mall when travelling south on Route 1)
After the exit, make right at the second traffic light. Pass through two lights. (Second light is Route 27 intersection) You are on the Grove Street. The school is on the right hand side after $\frac{1}{4}$ of a mile. FOR FURTHER INFORMATION: (201) 548-6697

---

TELUGU FINE ARTS SOCIETY WISHES MISS MALA A COLORFUL DANCE DEBUT AND A SUCCESSFUL FUTURE. TFAS ALSO CONGRATULATES MRS. PRATAP AND MR. SATHYANARAYANA (OUR LIFE MEMBERS) FOR THEIR ROLE IN PROMOTING OUR CULTURE IN NORTH AMERICA. .....................................


*With the best compliments of*

# Bank of India

(A Government of India Undertaking)

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

**It is the quality of service that makes the difference.**

- ◇ **Checking and Savings Accounts (at New York Branch)**
- ◇ **Certificates of Deposit including Euro dollar deposits**
- ◇ **Remittance Facilities**
- ◇ **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

HINDU RELIGION

# TEACHINGS OF PRAHLĀDA

By Dr. Venkat N. Kanumalla

(from the seventh canto of Srimad Bhagavatam)

In the Vaikuntha loka of the supreme Lord Sriman Narayana, the two gate-keepers, Jaya and Vijaya, were cursed by thefour young sages (Sanaka, Sandana, Sanatana and Sanat Kumara) for unrighteous conduct. The first birth of Jaya and Vijaya as Hiranyaksha and Hiranyakasipu reveals the glory of Prahlada; one of the greatest devotees of Lord Vishnu; the five year old son of Hiranyakasipu.

In spite of his being only five years old, Prahlada was always absorbed in the thoughts of Vasudeva. Sitting or walking, eating or drinking, playing or sleeping, he was constantly in communion with the Lord Govinda. His father was completely possessed with demonic nature and could not tolerate the divin child's devotion to Sri Hari. When enquired about his academic matters, Prahlada told his father the following great words.**"Develop devotion to Vishnu in one of the nine ways; hearing His glories, chanting His names, meditating on Him, worshipping His feet, offering yourself to Him, prostrating before Him, becoming His servant, becoming His friend and to open-up your soul to Him. If you are attached to the worldly pleasures, you will be caught in the hell-like whirlpool of transmigration and because of unsubdued senses, you will chewing again and again the already chewed. As a blind man led by another blind person cannot reach the goal, you cannot reach Lord Narayana by tying yourself with your actions and by the advice of similar persons. The only way to reach Him is to place the dust from the feet of great devotees of Vishnu on your head and to get rid of these Karmic actions by serving great Bhagavatas."**

Hiranyakasipu got outraged at the words of Prahlada, praising his enemy Lord Vishnu, and at one ordered to kill Prahlada by all available means. Prahlada could not be killed in spite of the several efforts of the demons like; poisoning, throwing into oceans or fire, trampling with elephants, starving, using weapons or by any other means of killing. To him, whose mind is hooked to the lotus feet of Lord Narayana, death is a far-cry. Then, Prahlada began teaching his classmates. " In this human life one should practise virtues conducive to God-realisation; as getting a human life is rather difficult. The only course advisable for any person is to be taken himself to Lord Madhava; for He is the ruler, friend and the very self of all. Pursuing sensual pleasures is done by all animals and no great intelligence be ascribed to humans for such conduct and the really intelligent person will strive to reach Lord Murari while the human body is yet sound and young. Half of our expected life span of hundred years is lost in sleep and a quarter of our life in infancy, ignorance, playing and sense gratification and the remaining quarter of our life is wasted in helplessness, disability, disease and old age.

"Develop detachment to your home, wife, children, wealth and the whole world even while you are young and by simply acting your role while your mind is kept fixed on the Lord. Only an ignorant person attaches himself to his wife, children, borthers, sisters, home, servants, possessions and professional drudgery and lives the life of a silk worm, imprisoning himself and being unable to find a way out. Indulging in sense-gratification, he could notrealise that his end is fast approaching and will fall again and again into this endless cycle of births and deaths. The only remedy is to try for God-realisation by taking refuge in Lord Narayana, the premieval Lord of Lords."

When his father asked him to leave Vishnu and surrender to demonic nature, Prahlada replied that anyone who tasted teh nectar from the feet of Lord Hari can never change to any other form of worship, as a cuckoo used to eating mango twigs can never go to thorny bushes. Further questioned as to his source of strength, Prahlada said that not only his source, but the source of strength for all including Hiranyakasipu or his benefactor Brahma or the Gods or their chiefs or Indra, Siva, Sakti, Varuna or any one and every one is only Lord Narayana.

Outraged at this reply, Hiranyakasipu challenged Prahlada to show his Lord, whom he claimed to be omnipresent, in a pillar of the court hall and Lord Narayana appeared as SRI NRISIMHA DEVA to overcome the boons obtained by Hiranyakasipu that he should not die; by any man or animal (so half man - half lion), by animate or inanimate things (so by hand-nails), during day or night (so at twilight time), neither on earth nor in the sky ( so between the two two thighs of the Lord) and by any created being (Lord Narayana was never created by any Brahma but He incarnates Himself). So it is always assured that the devotees of Lord Narayana will never be vanquished (Implying that the others do not enjoy the same facility.)

*******************************************************************************

Dr. Kanumalla will be glad to answer any questions, you may have on the matters of religion.

*******************************************************************************

భాలు ఆ భవన ద్వారంలో నిలబడి ఉన్నాయి. అవి వర్షాకాల మేఘాలవలె కనిపించాయి. వాటి ఘీంకారాలు వానాకాలపు ఉరుములను తలపింప చేశాయి.

శూల ముద్గర శక్తి తోమరాది ఆయుధాలు తళతళ లాడిస్తూ వికృత రూపాలతో ఎందరో రాక్షసులు ఆ భవనం చుట్టూ తిరుగుతున్నారు.

లోపల అడుగుపెట్టాడు. అంతటా బంగారు తెరలు. లేత ఎండలా తెల తెల్లని పాలకీలు. అడుగడుగునా పొదరిళ్ళు. ఆ ప్రక్కనే కుటీరాలు. వాటి సమీపంలో క్రీడా గృహాలు. చిన్న చిన్న చెక్క ముక్కలతో నిర్మించిన పర్వత శ్రేణులు. వినోద విహారాలు సాగించే మందిరం. కేళీ విహారాలకు యోగ్యమైన భవనం.

మరికొంత ముందుకు సాగాడు. పురులు విప్పి ఆడుతూన్న నెమళ్ళతో మందరగిరిని పరపించే మహాసౌధం కనిపించింది.

ధీ ధీర సంపన్నులు బలి కర్మలు నిర్వర్తించిన పరమశివుని భవనంలా ఉందది. అందులో మణి రత్నకాంతులు గ్రీష్మ భాను కిరణాలవలె వెలుగుతున్నాయి. ఆ భవనంలోని ఆసనాలు, పాత్రలు, శయ్యలు అన్నీ సువర్ణమయాలు. ఎటు చూసినా మాణిక్య కలశాలలో పొంగుతున్న మధువు, చూస్తున్న హనుమంతుడికి అది కుబేర భవనమా అని పించింది.

ఆ భవన ప్రాంగణంలో నడయాడుతూన్న నారీ మణులు ఆయన కంటబడ్డారు. బంగారు వడ్డాణాలు, గరగరలాడే అందెల రవళులు, చిరునవ్వుల కల స్వనాలు, చెవులను ఆకట్టుకునే మృదంగ నిస్వనాలు.

అన్నిటినీ చూస్తూ వింటూ ముందుకు సాగుతున్నాడు హనుమంతుడు.

ఈ కలస్వనాలు, ఈ సుందరరూపాలు ఆ వాయు నందనుని క్షణకాలం కూడా నిలబెట్టలేకపోతున్నాయి.

## పుష్పక విమానం

మణి రత్న సువర్ణ వజ్ర వైడూర్య రోచులతో అలరారే రావణ రాక్షసుని భవనం మెరుపులతో, రంగు రంగుల పక్షులతో అలరారుతున్న వర్షాకాల మేఘమండలంలా ఉంది. దానినిండా ఆయుధశాలలు, ధనరాగారాలు, శంఖ శ్రేణులు.

ఆ భవనం చుట్టూ సువిశాల మనోహరంగా చంద్ర శాలలు. అక్కడే దోష రహితంగా రాక్షసులు, దేవతలు పూజించుకోవడానికి యోగ్యంగా సువర్ణ శోభిత మయిన మందిరాలు ఎన్నో గోచరించాయి. ఆ విశాల భవనంలో రాక్షసేంద్రుని మూల బలం వున్నది.

ఆ భవనం రత్న శోభలతో భూమికి దిగివచ్చిన అమరావతిలా ఉంది.

కేసరాలు నిండిన పూలతో అలరారే వృక్షాలు వ్యాపించిన గిరి శిఖరంలా ఉంది. అక్కడ తిరిగే సుందరీమణు లందరూ నల్లని మేఘాలలో మెరుపుల్లా వెలుగుతున్నారు.

ఆ మహా సౌధం గగన చారులైన పుణ్యపురుషుల విమానంలా కనిపించింది. రాజహంసలే దాని వాహనాలుగా వున్నట్లున్నాయి. అది పుష్పక విమానం. రంగు రంగుల శిలలతో శోభిల్లే పర్వత శిఖరంలా రత్నఖచితమైన గ్రహ నక్షత్ర పరివేష్టితమైన చంద్ర మండలంలా, చిత్ర చిత్ర శోభలీనే మేఘమండలంలా గోచరించింది.

మహీకృతా పర్వత రాజి పూర్ణా
శైలాః కృతా వృక్షవితాన పూర్ణాః
వృక్షాః కృతా పుష్పవితాన పూర్ణాః
పుష్పం కృతం కేసరపత్ర పూర్ణమ్॥

అత్యద్భుతమైన అలంకారాలు మనస్సును ఆకట్టుకుంటున్నాయి. ఆశ్చర్యకరంగా వర్ణచిత్రాలు భూగోళాన్ని చూపుతున్నాయి.

భూమిమీద పర్వత పంక్తులు.

పర్వతాల నిండా వృక్ష సమూహాలు.

వృక్షాలన్నీ వికసిత సుమభరితాలు.

పువ్వుల నిండా కేసరాలు.

సౌధాలు సుధాధవళిమాలు.

సరోవరాలు పద్మ సంభరితాలు.

పద్మాలు కేసర పూర్ణాలు.

నగరంలోని భవనాలన్నింటికంటె మహోన్నతంగా ఉన్నది పుష్పక విమానం.

వైడూర్య మణులతో కొన్ని పక్షులు, తెల్లని వెండి కాంతితో మరికొన్ని పిట్టలు, ప్రవాళాలవలె ఎర్రనివి, సువర్ణంవలె పసుపు పచ్చనివి, ఎన్నో రంగుల పక్షుల కలస్వనాలు వింటూ, కంటూ సాగుతున్నాడు సమీర నందనుడు.

రత్నశోభితము, సువర్ణ గవాక్ష భరితము, అనుపమ కాంతి యుతము అయి గగనమార్గాన నడువగలిగిన ఆ పుష్పక విమానాన్ని ఏకాగ్ర దీక్షతో నిర్మించాడు విశ్వశిల్పి. మన మనస్సంకల్పాన్ని అనుసరించి వాయువేగంతో ప్రయాణిస్తుంది అది.

పుణ్య సంపన్నులు, మహాత్ములు, యశో విరాజితులు అయిన అమరబృందాలు నివసించడానికి యోగ్యమైన భవన మది. దాని దర్శనమే హృదయానికి ఆహ్లాదం కలిగిస్తుంది. చిన్న చిన్న గోపురాలతో బహు శిఖర శోభితమైన పర్వతంవలె ఉన్న దది.

విశాల నేత్రాలతో, దృఢగాత్రాలతో, కండపుష్టి గల రాక్షసులు దానిని రక్షిస్తున్నారు. వికసిత సుమ శోభతో వసంత వనంలా ఉందది. అంగుళం అంగుళం అన్వేషిస్తున్నాడు హనుమంతుడు. జానకీదేవి కనిపించలేదు.

## అంతఃపురం

వెదకుతూ వెదకుతూ రావణుని రాణివాసం చేరాడు.

యోజనం పొడవూ, అర్ధయోజనం వెడల్పూ ఉన్న ఎత్తయిన ప్రాకారం. చుట్టూ మత్తేభాలు కాపలా కాస్తున్నాయి. పదునెక్కిన ఆయుధాలను ధరించి మహాయోధులు దాని చుట్టూ తిరుగుతున్నారు.

యమ, వరుణ, కుబేర, దేవేంద్ర భవనాలను పరిహసిస్తున్న దది. రావణుడు తన పరాక్రమ ప్రదర్శనతో నిఖిల లోకాలనుండి తీసుకువచ్చిన కామినీ జనం ఆ భవనంలో స్వేచ్ఛగా విహరిస్తున్నారు.

బంగారు సోపానాలతో మణిఖచితమైన రత్న వేదికలు, స్ఫటికాల జాలరులతో గవాక్షాలు, పగడాలూ, మణులూ, ముత్యాలూ గుత్తులు గుత్తులుగా పైన వేలాడుతూంటే క్రింది భాగం రంగు రంగుల తివాసీలా కనిపిస్తోంది.

మధు మైరేయ వారుణి ఆదిగా గల పానీయాలు నిండిన భాండాలు, భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్యాల వాసనలు మత్తుగొలుపుతున్నాయి.

తెల్లని రాజహంసవలె అగరు ధూపం భవన గవాక్షాలనుండి పరిసరాలలోకి వ్యాపిస్తోంది. ఇంద్రియ తర్పణంగా వున్న ఆ భవనం పసిబిడ్డను సాకుతూన్న మాతృదేవతలా ఉంది. ఉన్నత స్తంభాలనే రెక్కలు విప్పి ఆకాశానికి ఎగురుతున్న పక్షిలా ఉంది. దేవేంద్రుని రాజధానిలా స్వర్ణదీప కాంతులతో అలరారుతోంది.

సాగుతున్నాడు హనుమంతుడు—

జానకీదేవి జాడ లేదు.

అన్వేషిస్తూనే వున్నాడు.

రంగు రంగుల చీరలు.


Live the good life.

THE EQUITABLE
Financial Services

The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR
New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE



**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D., F.A.A.P.

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854
**(201) 981-1399**

రత్న మాణిక్య భూషణాలు.

అర్థరాత్రి వరకూ పానగోష్ఠిలో ఉండి అలసి నిద్రకు జారుతున్న నారీమణులతో ఆ భవనం తేనె త్రాగి విశ్రాంతిగా ఉన్న తుమ్మెదల గుంపులా వుంది. కలహంస దంపతులతో అలరారే సరోవరంలా వుంది.

ఆ కామినీమణుల నిశ్వాస వాయువు పద్మగంధాన్ని జిమ్ముతోంది. ఆ వాసనకు మోసపోయిన తుమ్మెదలు సరోవరాలలోని పద్మాలను వదిలి ఈ ముఖ పద్మాల వైపు బారుగా వస్తున్నాయి.

పుణ్యఫలం పరిసమాప్తం కాగా నేలకు రాలిన తారల వలె వున్నారు నారీమణులు. చెల్లాచెదరైన కేశపాశాలు, చెదరిన అంగ భూషణాలు, నలిగిన పూల మాలలు, చిక్కులు పడిపోయిన హారాలు, చిరు చెమటలు, కరిగి జారుతూన్న తిలకాలు.

మధుపాన సమయంలో సాగిన సరసాలలో తెగిపోయి వ్రేలాడుతూన్న ముత్యాల దండలు, జారుతూన్న పైటలు, పట్టువదలిన వడ్డాణాలు, జారిపడిన మకరకుండలాలు—

ఏనుగులు విహరిస్తూ తొండాలతో పీకి పారవేసిన తామరతూడుల్లా ఉన్నాయి, చంద్రకిరణాలవలె కాంతులీనే ముత్యాల హారాలకు రెండువైపులా సమున్నతంగా ఉన్న పయోజాలు నిద్రపోతున్న రాజహంసల్లా ఉన్నాయి.

వైడూర్య మణులే రాజహంసలై, స్వర్ణహారాలు చక్రవాకాలై కనిపిస్తూ ఉండే హంసలూ, చక్రవాకాలూ విహరించే చిన్న చిన్న నదులవలె ఉన్నారు నారీమణులు. వారి కటి ప్రదేశాలు ఇసుకతిన్నెలను తలపిస్తున్నాయి.

ఆభరణాలపై అలరారే చిరుగంటలే మొగ్గలుగా, వదనాలు వికసిత కమలాలుగా, శృంగార క్రియలు మకరాలుగా, తనుద్యుతులు తటాకాలుగా ఆ కామినీ జనసందోహం ఒక నదీ దేవతలా ఉంది.

కొందరి చూచుకాలమీద అలంకార రేఖలు భూషణాలవలె వెలుగుతున్నాయి. వారి నిట్టూర్పుగాలికి కదిలే చేలాంచలాలు రంగు రంగుల పతాకాలవలె ఎగురుతున్నాయి. ఆ గాలికి కర్ణకుండలాలు నాట్యం చేస్తున్నాయి. వారి వదన పద్మగంధానికి మధుపాన నిశ్వాసాలు తోడుగా వచ్చి ఆ గాలులు రావణునికి సేవ చేస్తున్నాయి.

పాన వివశలైన ఆ రమణీమణులు మైకంలో తమ ప్రక్కనున్న తరుణి వదనమే రావణ ముఖంగా భావించి ముఖంగా కన్నులు అర మోడుస్తున్నారు. తాము ధరించిన చీరలనే తలగడలుగా ఉంచుకొన్నారు కొందరు. ప్రక్కనున్న పడతి వక్షస్థలం మీద తల వుంచి కొందరు నిద్రపోతున్నారు. ఒడులలో, తొడలపై, పిరుదలపై, ఒకరిపై ఒకరు తలలుంచి హాయిగా నిద్రలోకి జారుతున్నారు. ఆ మృదు స్పర్శలే వారికి పులకలెత్తిస్తున్నాయి.

ఒకరి బుజాన్ని ఒకరు పెనివేసుకొని కేశబంధాలు దగ్గరగా ఉంచుకొని శయనించిన వారు నారీమణి హారంలా ఉన్నారు. తుమ్మెదల తాడుతో కట్టిన పుష్ప హారంలా ఉన్నారు.

వసంత కాలపు పిల్లగాలికి ఊగిసలాడే లతలు, పూలు ఒకదాని నొకటి బంధించుకున్నట్టు వారంతా ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని పడుకున్నారు.

బంగారు దీపకళికల్లా వున్నారు. ఎవరి అవయవాలు ఏవో, ఎవరి అలంకారాలు ఏవో, కేశపాశాలెవరివో తెలియడం లేదు.

వారందరినీ రావణుడు తన పరాక్రమం ప్రదర్శించి తీసుకు వచ్చాడు. కొందరు తమంత తామే రావణ సౌందర్య వ్యామోహితులై వెంటబడి వచ్చారు. తనయందు అనురాగం లేనివారి నెవరినీ రావణుడు తీసుకు రాలేదు. అందరూ సౌందర్యవతులే. కులగౌరవం కలవారే. గుణశీలాలలో ఎవరినీ వేలెత్తి చూపలేము.

అందరినీ చూస్తున్నాడు హనుమంతుడు. ఇందరూ తమ భర్త అయిన రావణుని సన్నిధానంలో వున్నట్టే జానకీదేవి రామభద్రుని దగ్గరే ఉంటే వీరి జన్మ చరితార్థమయేది.

వీడెంతటి వాడయినా పతివ్రతా శిరోమణి అయిన జానకీదేవిని అపహరించి లోకం దృష్టిలో తుచ్ఛుడయాడు.

సత్యము సర్వోత్తమమైనది. అయితే సత్యమయ జీవనం అంత కంటే ఉత్కృష్టమైనది.
— గురు నానక్

* * *

స్వయం కృషితో పైకి వచ్చిన వ్యక్తి దగ్గర "అదృష్టం" గురించి మాట్లాడలేము.
— ఇ. బి. వైట్

* * *

ప్రతీ కోరికా మనసులో కొంత భాగాన్ని తునకలు చేసి, నిలకడ కోల్పోయేటట్లు చేస్తుంది.
- స్వామి రామతీర్థ

* * *

సహనం శక్తికంటే చాలా గొప్పది. క్షమించడంకంటే అందమైనది. —రస్కిన్

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

*APPOINTMENTS CAN BE MADE IN* NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)

**INDIA BAZAAR**

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

**INDIA BAZAAR**

**NEW YORK**
42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

**GANESH GROCERIES**

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

**GANESH GROCERIES**

## మనలో మాట - శ్రీమతి అలివేలుమంగ శాస్త్రి, E. BRUNSWICK NEW JERSEY.

అప్పుడే పనిపూర్తి చేసుకుని తెలుగుజ్యోతి చదివేందుకు తీసుకుని కూర్చున్నాను. తీరిక సమయాల్లో, పత్రికలు తిరగెయ్యటము నా హాబీలలో ఒకటి." పేజీలు తిప్పుతూండగా, ఇంతకు మునుపు ఎప్పుడూ చూడని క్రొత్త పేరుతో ఆర్టికల్ కనిపించినది. అది చూశాక ఎన్నాళ్ళనుంచో అడుగున పడివున్న, నా చిన్న కోరిక ఒకటి తలెత్తి మనస్సులో మాట చెప్పుకోమని తొందర చేసినట్లు అనిపించడముతో, వెంటనే లేచివెళ్ళి, వ్రాయడం ప్రారంభించాను. విషయమేమిటంటే "మన తెలుగుజ్యోతిలో పడే, నేను వ్రాసే కథలను మా యింట్లో నేను తప్ప మరెవ్వరూ చదవరు. పిల్లలకు తెలుగు రాదనే వంకతో చదవరు. మరి మా వారో!!!" నిలదీసి ఒకసారి అడుగుతే నిర్మొహమాటంగా అన్నారు. "నీ కథలు పుస్తకంలో అచ్చు అక్షరములలో కనిపించకపోవడమే నని". నా కథలను అచ్చులో చూసుకోవాలని నాకెన్నాళ్ళనుండో వున్న కోరిక. మనకు క్వాలిటీ పేపర్లు వున్నాయి. ఆధునిక పరికరాలన్నీ అందుబాటులోనే వున్నాయి. టెక్నాలజీ కూడా వుంది. ఇక్కడా, యిండియాలోనూ కూడా కంప్యూటర్ ఫీల్డ్‌లో అష్టదిగ్గజాల వంటి వారున్నారు. మ్యాగజైన్‌లో కొంత భాగం అచ్చులోనూ, కొంత భాగము చేతివ్రాతలో వుండటము వల్ల నామట్టుకు నాకు బాగా అనిపించడము లేదు. ఈ చేతివ్రాత వ్రాస్తున్న వాళ్ళు కూడా తమ అమూల్యమైన కాలాన్ని వ్యర్థం చేసుకొనవలసి వస్తున్నది. కంప్యూటర్లలో మహామహులయిన వాళ్ళందరూ పూనుకొని కంప్యూటర్లతో మన లిపిని నిర్ధారించే పద్ధతులను సూచించగలరని ఆశిస్తున్నాను. ఈ విషయములో ఇంకొరకంగా సహాయం చేయగలరని కూడా ఆశిస్తున్నాము.

---

"MANDOLIN" SRINIVAS సంగీత కచ్చేరీ
జూన్ 7, 1987 at 4:30 P.M at
I.S. 237, RACHEL CARSON INTERMEDIATE SCHOOL, COLDEN STREET, FLUSHING, NY 11355
ORGANIZED
IN AID OF HANDICAPPED CHILDREN.
FOR MORE INFORMATION: (718) 762-7173, (718) 565-7543. The school is very close to the Hindu Temple in Flushing.

---

రే(వ)గుప్తి రాగము - దేశాదితాళము

పల్లవి ॥ గ్రహబలమేమి శ్రీ రామానుగ్రహబలమే బలము ॥గ్రహ॥
అనుపల్లవి ॥ గ్రహబలమేమి తేజోమయ విగ్రహమును ధ్యానించేవారికి నవ ॥గ్రహ॥
చరణం ॥ గ్రహపీడల పంచపాపముల - నాగ్రహములు గల కామాదిరిపుల
నిగ్రహము చేయు హరిని భజించే త్యాగరాజునికి రసికాగ్రేసరులకు ॥గ్రహ॥

అష్టగ్రహకూటమి, నవగ్రహాల మహిమ, ఇంట్లో ఇబ్బందులకి గ్రహశాంతి ఇందతా సగటు మానవుల గొడవ లోపాన్ని. కామాన్ని నిగ్రహించుకుని, పంచ మహా పాతకాలకు దూరంగా ఉంటూ, శ్రీరాముని దివ్యమంగళ విగ్రహాన్నే పూజించుకునేవాళ్ళకి రాముని అనుగ్రహమే పెద్దఅండ. దానిముందు ఈగ్రహాలశక్తి బలాదూర్. గాయత్రీ మంత్రాన్ని జపించే వాణ్ణి 'ఎగ్రమానికమ్మ' వంటి క్షుద్రశక్తులు ఏమీ చేయలేనట్లే, రాముణ్ణి నమ్ముకున్నవాళ్ళకు ఏలినాటి శనిలాంటి పీడలు హానికలిగించవు అని ధైర్యంగా ఉండవచ్చు."

తన చుట్టుప్రక్కల ఉండే కొన్ని దుష్టగ్రహాలను కూడా దృష్టిలో పెట్టుకుని త్యాగరాజుగారు ఈ కృతిని వ్రాసి ఉండాలి!

త్యాగయ్య ఎన్నో కృతులలో 'దేశాది' తాళం అనే ప్రత్యేక తాళాన్ని ఎన్నుకొన్నాడు. నేటి గాయకులు దీన్ని విస్మరించి మామూలు ఆదితాళాన్నే వాడుతున్నారు. హరిదాసుల్లో కొందరికి ఈ దేశాది తాళం సుపరిచితమైదేనని ఒక సంగీతాభిమాని అంటున్నారు.

- కొల్లూరి సత్యరామప్రసాద్


Professional Quality Transfer of VIDEO TAPE through
DIGITAL SYSTEM
(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)
FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.
Transfer done at very competitive rates.
NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




Ask for Sam
R.K. VIDEO DUB INC.
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)
IN N.Y. STATE, CALL
(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757
IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181
Ask for Rita or John
IN FLORIDA, CALL (305) 372-9443



VRD SYSTEMS
CONSULTANTS
SPECIALIZES IN
IMS
CICS
IDMS
13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# అన్నపూర్ణ

నరసరాజు నడుస్తున్నాడు. అబద్ధంగాడు కుట్టిన ఆకుచెప్పు లరిగిపోయేలా అడుగు లేస్తున్నాడు. చైత్రమాసపు ఎండ. నెత్తిమీద ఒత్తుగా వున్న గిరజాల జుట్టును కూడా దాటి. మాడుని చుర్రుమనిపిస్తోంది. చిరచిరలాడుతూ నడుస్తున్నాడు. చింత తోపులు దాటి. ఎండిపోయిన పంటకాలువల మీంచి దూకి. ఎండి నెర్రెలు విచ్చిన భూదేవి మీద దూకుతున్న సూర్యుడిలా నడుస్తున్నాడు. పగుళ్ళు తీసిన పంట పొలాల్లో. చీలమండలు చీరుకుపోతున్నా లక్ష్యపెట్టకుండా నడుస్తున్నాడు. నోట్లో వున్న చుట్ట కాలి నుసవుతోందో — అతని పంటికింద నలిగి సగమవుతోందో తెలియకుండా నడుస్తున్నాడు. గుండెల్లోంచి తన్నుకొస్తున్న ఆవేశం, కళ్ళల్లో ఆవిరై- నుదుటి మీంచి జారుతోంది. తుడుచుకోకుండా నడుస్తున్నాడు. నరసరాజు నరసింహుడిలా నడుస్తున్నాడు.

ఆ రోజు ఉదయం_నరసరాజు ఇంట్లో లేనప్పుడు నారయ్యపంతులు వచ్చాడు. వచ్చినవాడు వచ్చినట్టు వెళ్ళాడా లేదు. అరుగులమీద హడావుడి చేసి వెళ్ళాడు. నరసరాజింటి అరుగులమీద చిందులు తొక్కి వెళ్ళాడు. నరసరాజు పరువు నట్టేట్లో ముంచడానికి అంకురార్పణచేసి వెళ్ళాడు. నరసరాజు రాకుండానే వెళ్ళాడు.

నారయ్య పంతులు వెళ్ళిన గంటకి నరస రాజొచ్చాడు వచ్చిన నరసరాజుకి నారయ్య పంతులు చేసిన హడావుడి వీధిలోనే తెలిసింది. ఇంటికొచ్చేసరికి దాని తీవ్రత అర్థమయింది. జరిగిన అవమానాన్ని కళ్ళల్లోంచి కిందికి వొంపలేదు నరసరాజు భార్య. ఒక్క చూపుతో చెప్పింది. మంచినీరు కూడా తాగకుండా వీధిలోకి అడుగుపెడుతున్న భర్తచేతికి చాపాటి కర్ర అందించింది.

చాపాటికర్ర కుడిచేత గట్టిగా పట్టుకుని అంగలేస్తూ నడుస్తున్నాడు నరసరాజు.

నరసరాజు తండ్రి తాతల హయాంలో బాగా కలిగినవాళ్ళే. రాచమర్యాదలకి ఒరవడి దిద్దిన వాళ్ళే. అలా దిద్దడంలో భూములుకరిగిపోయాయి. నరసరాజు పెరిగి పెద్దయ్యేసరికి నాలుగిళ్ళ చావిడి. నలభై ఎకరాల మాగాణి మిగిలింది. చేటల్లో తీసుకున్న చేబదుళ్ళు చెట్లయి కూర్చున్నాయి. ఆ రోజుల్లో రాతలేవీ మాటలేగాని. మాట తప్పడం నాటి జనాలకి తెలియదు. మాట తప్పడం. మనుషులకి. కట్టుదాటడం గొడ్లకి కూడా తెలియనిరోజులవి. అడిగించుకోవడం రాచమర్యాదకి భంగం. అన్నమాట నిలబెట్టుకోకపోవడం ఆత్మహత్యతోసమానం. ప్రాణం కన్న మాట ముఖ్యం- అందుకే అడిగించుకోకుండా చేబదుళ్ళు తీర్చెయ్యాలన్నది నరసరాజు నిశ్చయం. నిశ్చయమైతే వుంది గాని ఆధారం కనిపించలేదు. ఉన్న పొలం మీద అంత అయివేజు ఒక్క సంవత్సరంలో రాదాయె. ఆ కాలంలో బేంకులేవీ. రైలు పట్టాలున్నా. రైళ్ళు ఆగని వూళ్ళవి.

ఎంత ఆలోచించినా నారయ్య పంతులు దగ్గరకి వెళ్ళక తప్పదనిపించింది నరసరాజుకి.

నారయ్య పంతులు, నరసరాజు చిన్నప్పుడు ఒకే వీధి బడిలో చదువుకున్నారు. నాలుగూళ్ళకి మధ్య ఒకే బడి. ఆ వూరి నుంచి నారయ్య పంతులు. ఈ వూరినుంచి నరసరాజువచ్చి “అ.ఆ”లు దిద్దుకున్నారు. ఆ తరువాత తరచు సంతల్లో కలుసుకున్నారు. అలా జరిగినదాయె వాళ్ళ పరిచయం

తండ్రి తర్వాత. కరణీకం వారసత్వంగా వచ్చింది నారయ్య పంతులికి. తండ్రికన్నా నాలుగింతల లౌక్యంతో. అంతకుమించిన స్వార్థంతో. కుటిలత్వంతో వచ్చింది. గొలుసురాతల్లో గొంతులు బిగించే వడ్డీ వ్యాపారం కూడా వచ్చింది. నారయ్య పంతులు దగ్గర అప్పు తీసుకుంటే. ‘నారాయణ’ అన్నాక కూడా తీరదని ప్రతీతి తాకట్టు లేకుండా. కాగితం మీద సంతకమో వేలిముద్రో లేకుండా నారయ్య దగ్గర అప్పు పుట్టదు. పదేళ్ళలో నారయ్య పదింతలు పెరిగాడు. అతని పేరు పదిమంది పళ్ళ మధ్య ఎప్పుడూ నలుగుతూ వుంటుంది.

అందుకనే. నారయ్య దగ్గర కెళ్ళడానికి ముందు సందేహించాడు నరసరాజు. చెల్లయిన చేబదుళ్ళు మహావృక్షాలుకాకుండా వుండాలన్నా మాట తప్పకుండా బతకాలన్నా. వేరే మార్గం తోచలేదు మరి.

నలభై ఎకరాల్ని తాకట్టు పెట్టి. పది వేలు పట్టుకొచ్చి. మాటని. రాచ వంశ మర్యాదని కాపాడుకున్నాడు నరసరాజు. ఆ పైన వడ్డీతోసహా రెండు వేలు చొప్పున చెల్లుపెట్టుకుంటూమూడేళ్ళు నెట్టుకొచ్చాడు. రశీదడగడం రాచ మర్యాదకి భంగమాయె. ఆ రోజుల్లో పట్టింపులవి. అదే నరసరాజు పరువుని నట్టేట్లో ముంచిందిప్పుడు.

ఆ రోజు ఉదయం నరసరాజింటి కొచ్చిన నారయ్య అరుపుల్లో, అరుగుల మీద చిందుల్లో, తేలిన విషయమేమిటంటే “చెల్లు బెట్టిన మూడువేలు పోను, మిగతా ఏడు వేలు వడ్డీతో సహా వారం రోజుల్లో చెల్లుబెట్టకపోతే, నోటు కాలదోషం పట్టకుండా కోర్టులో దావా వేస్తానని....”

“అదేమిటన్నగారూ. వారు ఏటా రెండువేల చొప్పున. మొత్తం ఆరువేలు వడ్డీతో కట్టారటకదా.” అంది నరసరాజు భార్య తలుపుచాటునుంచి మెల్లగా.

“ఇదిగో అమ్మాయ్. మీ ఆయన నీతో ఎం చెప్పాడో నాకు తెలియదు. నాకిచ్చింది మూడువేలే. ఇవిగో రశీదులు. ఎప్పుడు తీసుకోమన్నా. “మీదగ్గర అనుమానమా” అనేవాడు. నాకు తెలుసు ఇలా జరుగుతుందని. ఏదో స్నేహితుడు కదా అని యిచ్చాను. మాట నిలకడలేని వాళ్ళతో యిదే తంటా” అని రశీదులు గుమ్మంలోకి గిరాటెట్టి వెళ్ళిపోయాడు నారయ్య.

డబ్బుకన్నా పరువు ముఖ్యమాయె. “మాట నిలకడలేనివాడ”న్న మాట నరసరాజుని శూలంగా గుచ్చింది. అవమానం తట్టుకోలేని రాచ పౌరుషం అంగలేసుకుంటూ బయల్దేరింది.

ఊరుచేరిన నరసరాజు “నారయ్యగారూ” అంటూ గర్జించాడు.

అన్నపూర్ణమ్మ తలుపు తీసింది.

నారయ్య పేరుని పంటికింద నలిపే వాళ్ళంతా. అన్నపూర్ణమ్మని నాలుకలమీద పూజిస్తారు.

తలుపుతీసిన అన్నపూర్ణమ్మని చూడగానే తల పక్కకి తిప్పి “నారయ్యగారు లేరా అమ్మా” అన్నాడు నరసరాజు.

“ఎక్కడికో వెళ్ళారన్నయ్యగారూ. ఎక్కడికెళ్ళారోమరి. భోజనానికింకారాలేదు. రండి- ఆయన వచ్చేస్తారు” అందన్నపూర్ణమ్మ.

లోపలినించి చాప తీసుకొచ్చి అరుగు


PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING WEEKENDS APPOINTEMNTS AVAILABLE



MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

మీద వేసింది. ఆనుకోవడానికి తలగడా తెచ్చింది.

"కూర్చోండన్నయ్యగారూ. మంచినీళ్ళు పట్టుకొస్తాను."

"వద్దు."

"ఎండనబడొచ్చారు" అని లోపలకెళ్ళి తాబేటికాయలోంచి చల్లటి నీళ్ళు చెంబులో తెచ్చిపెట్టి. గుమ్మంలోపల నిలుచుందావిడ.

నరసరాజు తటపటాయించాడు. గొంతుక ఎండిపోతోంది. పొద్దుటిన్నుంచి నీటి చుక్క ముట్టలేదు.

"తాగండన్నయ్యగారూ. ఎప్పుడనగా బయలుదేరారో ఏమో."

నరసరాజు మెల్లిగా లేచి చల్లటి నీళ్ళతో ముఖం కడుక్కుని. గుక్కెడు నీళ్ళు తాగేసరికి ప్రాణం చల్లబడ్డట్టయింది.

అప్పటికి సూరీడు నడికొప్పుమీంచి కిందికి జారుతున్నాడు. నరసరాజు అరుగు మీద తలగడాకి జేర్లబడ్డాడు.

పావుగంటలో అన్నపూర్ణమ్మ మళ్ళీ గుమ్మం దగ్గరకొచ్చి. "కాళ్ళు కడుక్కోండి అన్నయ్యగారూ. భోంచేద్దురు గాని" అంది.

"అబ్బే ఇప్పుడేమీ వద్దమ్మా" అన్నాడు నరసరాజు. అతనికి ఇబ్బందిగా వుంది.

"అదేమిటన్నయ్యగారూ. ఎండనబడొచ్చారు. మొహం నీరసంగా వుంది. ఆయనొస్తారులెండి. మీరు కాళ్ళుకడుక్కోండి. భోంచెయ్యకపోతే నామీద వొట్టే. చెల్లెలి దగ్గర మొహమాట మేమిటండన్నయ్యగారూ."

నరసరాజుకి తడబాటుగా వుంది. అయినా లేవక తప్పలేదు. అన్నపూర్ణమ్మ మాట కాదనలేక పోయాడు.

విస్తరిముందు కూర్చున్న నరసరాజుకి చికాగ్గానూ. బాధగానూ వుంది. అన్నపూర్ణమ్మ నుదుటిమీద కాసంత కుంకుమ బొట్టు అతన్ని హెచ్చరిస్తోంది.

"ఛ!" అన్నాడు నరసరాజు.

"ఏమిటన్నయ్యగారూ" అంది అన్నపూర్ణమ్మ.

"ఏం లేదు చెల్లెమ్మగారూ. నే వచ్చి వెళ్ళానని చెప్పండి. బావగార్నొకసారి వచ్చి కలవమని చెప్పండి. తలుపేసుకోండి." అని కర్ర ఎడంచేతిలోకి మార్చుకుని. అంగలేసుకుంటూ అక్కడి నుంచి కదిలాడు నరసరాజు.

—భైరవయ్య

## వీలునామా

నేను పోయాక
  నా కళ్ళకు చూపుంటే
వాటిని
'న్యాయా'నికి ధర్మం చెయ్యండి!
నేను పోయాక
నా కాళ్ళకు నడకుంటే-
వాటిని
'ధర్మా'నికి దానం చెయ్యండి !!

తిరుమూరు సుధాకర్ రెడ్డి

## సన్యాసి స్వగతం

అయిదు వికెట్ల నష్టానికి
  రెండొందల తొంభైనాలుగు పరుగులట
అతను మాత్రం నాటౌటట
పూర్ ఫెలో. అతనికేం తెలుసు?
మూడుముళ్ళ ఖర్మానికి
జీవితాంతం పరుగులని
తాళి కట్టినపుడే ఔటయ్యాడని

—బొల్లేపల్లి మధుసూదనరాజు

WITH BEST COMPLIMENTS FROM

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including*
*Discrimination, Real Estate, Wills, Estates*
*Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

*DAMA VENKAIAH

# TAX FREE INCOME

Tax Free Income

Single Premium Insurance-Fourway Winner For Retirees

After tax reform, single-premium life insurance policies are one of the best tax shelters still around. And one group that could benefit tremendously from single-premium policies are retirees seeking an increased stream of income.

-STRATEGY FOR RETIREES- A retiree can use a participating single-premium policy to (1) get a steady flow of tax free income, (2) provide large amounts of emergency cash when needed, (3) cut any income tax on social security benefits, and (4) leave a survivor with a substantial death benefit to boot.

Example: Our retiree-let's call him Mr. Murthy is 66 years old and and has an annual adjusted gross income of $34,000 on a joint return. He has $50,000 invested in a Certificate of Deposit. The CD pays 6½% interest. Murthy has to pay current tax on his $3,250 interest income. In Murthy's 28% bracket, his effective rate of return is only 4.68%-giving him after-tax income from the CD of $2,340.

Another problem: Murthy's CD income has pushed his total income over the $32,000 threshold for tax on social security benefits. So he has to pay tax on one-half of his benefits.

-TAX-FAVORED ALTERNATIVE- Instead of rolling over his CD when it matures, Murthy chooses a different approach. He withdraws the $50,000 principal and buys himself a participating single-premium policy.

How does Murthy come out ahead with the single-premium policy? Of course, the insurance policy gives him a major advantage right away: By putting down a $50,000 premium he acquiries a $94,000 death benefit that will go tax-free, to the beneficiary of his choice. And as long as Murthy takes only dividends from the policy, the death benefit will not go down.

Murthy also gets much more after-tax from the policy. By utilizing only the dividend income produced by the policy he gets a steady, increasing stream of tax-free income. Reason: The dividends keep paying out tax-free, up to the point where they equal Murthy's basis (i.e., the $50,000 he has invested) in the insurance policy.

If Murthy decides to start taking dividends from the policy after one year, his policy pays $2,580 in tax-free income in year 2 (already exceeding the after-tax income from his old CD), and the policy's guaranteed cash valve is $50,630. By year 5, he can take up to $2,797, and the cash value will be up to $55,438. In year 10, the dividend is up to $3,156 and cash value is $63,224, and by the year 17 he can take $3,259, with a cash value of $74,432.

Of course, Murthy can borrow against his policy's cash value at any time if he needs larger sums to make large purchases, or for emergencies.

Added advantage: Since the stream of income is non-taxable, it is excluded from Murthy's income base in figuring the tax on Social Security benefits. In Murthy's case, he has converted enough taxable income into tax-free income to escape tax on his benefits completely.

-TAX-FREE INCOME CONTINUES- After year 17 Murthy will have recovered his basis in the policy. In other words, he will have to start paying tax if he wants to keep withdrawing the dividends. But he can still get steady tax-free income, if he wants it, by systematically borrowing against the policy's cash value. The loans do not have to be repaid (although they will cut into the policy's death benfit).

*Tax, Insurance & Pension Counsultant



# ఇల్లుపట్టిన శని

శ్రీకృష్ణ

ఎక్కడో ఒంగోలు దగ్గర ఒక పల్లెటూరిలో పుట్టిపెరిగిన సరోజ తను భర్తతో కలిసి వెళ్ళబోయేది వైజాగ్‌లాంటి ఖరీదైన సిటీకి అనుకుంటే 2 సంవత్సరాల క్రితం మనస్సు గాలిలో తేలిపోయి ఒళ్ళు తెలియలేదు. '...చక్కగా బీచి ఒడ్డుకు షికార్లు, చూడడానికి బోల్డన్ని సినిమాలు, ఎంచగ్గా తామిద్దరే.. ఒకరికొకరు..హాయిగా ఆనందంగా.... ఇలా సాగిపోయాయి ఆమె ఆలోచనలు.

సారె తీసుకుని క్రొత్తగా కాపురానికి వెడదామని అత్తవారింటికి వచ్చింది. అక్కడ తమతో పాటు విశాఖకు సిద్ధమయిన విధవ ఆడబడుచును చూసి మతిపోయినంత పనయ్యింది సరోజకి. అసలు, తల్లి తండ్రులే కొత్త భార్యాభర్తల వెంట వెళ్ళడానికి వెనుకాడతారు. అలాంటిది ఈమె ఇలా వెంట బడడం... అసలు ఏమీ అర్థంకాలేదు. "మా సరోజ వయస్సులో చిన్నది. వంటలవీ ఏం తెలుస్తాయి? ఏదో నేను వాళ్ళ సంసారాన్ని అంతా చక్కపెట్టి కొన్నాళ్ళపాటు ఆ అమ్మాయికి అన్నీ నేర్పివస్తాను" అంటూ తెలివిగా జవాబులిస్తూ విశాఖకు కాంతం తరలి వచ్చింది.

పెళ్ళయి ఆరు నెలలయినా భర్త స్వభావాన్ని సరిగా అంచనా వెయ్యలేకపోయింది సరోజ. మూర్తి గవర్నమెంట్ సంస్థలోనే ఎకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆఫీస్‌కెళ్ళడం, తిన్నగా ఇంటికి వచ్చి ఏ పుస్తకమో చదువుకుని పడుకోవడం, ఇదీ అతని రోజువారి ముఖ్య కార్యక్రమం. సినిమాలు, షికార్లు అంటూ కలలు కన్న సరోజ మెల్లిగా వాటి స్థానాన్ని ఒక ప్రక్కన పెట్టవలసి వచ్చింది. ఇక ఆడబడుచుతో వెడదామన్నా, ఆవిడకి విపరీతమైన తలనొప్పి వస్తుందట. అడగ్గా అడగ్గా, మూర్తే ఎలాగో ఓపిక తెచ్చుకుని ప్రయాణమవుతాడు. తీసుకెళ్ళడం వరకే అతని డ్యూటీ. మిగతా సీనరీలన్నీ బొమ్మల్లా చూసి రావాలి అంతే. ఒక మాట వుండదు. పలుకు వుండదు. తాను వరవరా ముందుకు నడుచుకు పోతాడు. వెనుక పరుగులాంటి నడకతో అతనిని అందు

జరుగుతుంటే ఇక విసుగేసి అతనితో కలిసి బయట కెళ్ళడం చాలా మటుకు తగ్గించేసుకుంది.

ఏదో తన ఉద్యోగం, తిండి ఇవే చూసుకొంటాడు గాని నలుగురిలో తిరగడం గాని, తెలివిగా మసులుకొని పనులు చేయించుకోవడం కాని మూర్తికి తెలియవు. తెలియని వాటి గురించి ఏదైనా సరోజ చెప్పబోతే మూడ్ బాగుంటే వింటాడు. బాగోలేకపోతే ముఖం గంటుపెట్టుకుని పుస్తకంలో తలదూరుస్తాడు. భర్తకి లోకజ్ఞానం అంతంత మాత్రమేనని, తనే తెలివిగా మసులుకోవాలని సరోజ ఇప్పుడిప్పుడే భావిస్తుంది. కానీ వీళ్ళిద్దరి మధ్య ప్రతి విషయానికి కాంతం పానకంలో పుడకలా నేనూ వున్నానని అడ్డుపడుతూ వుంటుంది.

నిస్సారంగా వున్న జీవితంలో తొలకరి జల్లు కురిసినట్లయ్యింది విశ్వం రాక. విశ్వం సరోజకి అన్న వరస అవుతాడు. ఇద్దరిదీ ఒకే ఊరు. బంధుత్వం కూడా కలవడంతో సరోజను సొంత చెల్లెలికంటె కూడా ఎక్కువగా అభిమానిస్తాడతను. విశాఖకు కొత్తగా బదిలీ మీద వచ్చాడతను. అతని భార్య ప్రభ కూడా మంచి కలుపుగోరు మనిషి. తరచుగా వాళ్ళ ఇంటికి వెళ్ళి కబుర్లతో కాలం గడపడంతో సరోజలో కొత్త ఉత్సాహం ప్రోది చేసుకుంది. అలా వెడుతున్నందుకు మూర్తి ఏమనేవాడు కాదు గాని, కాంతం గొణుక్కునేది. ఆమె మాటలను అంత లెక్క చేసేది కాదు సరోజ. ప్రభకి ఒక ప్రయివేట్ సంస్థలో టైపిస్ట్‌గా ఉద్యోగం దొరికింది. వాళ్ళ బాబుని చూడడానికి ఊరినుండి మేనత్తను తోడు తెచ్చుకుంది.

ఒకసారి వాళ్ళింటికి వెళ్ళిన సరోజకి భార్య భర్తలిరువురు ఏదో చర్చించుకుంటూ కన్పించారు.

"ఏమిటన్నయ్యా సంగతి?" అంటూ తాను ఒక కుర్చీ లాక్కుని కూర్చుంది.

"ఇల్లు కడదామని ఆలోచిస్తున్నానమ్మా..." అంటూ అసలు సంగతి బయటపెట్టాడు.

"అదేమిటీ? మీకు ఊర్లో ఇల్లుందిగా?"

"ఉంది. వుంది. దానిని మా ఇద్దరన్నదమ్ములు పంచుకోవాలి. ఒక్కొక్కరికి రెండు గదులు కన్నా ఎక్కువ రావు. ఇక అన్నయ్య సంగతి నీకు తెలిసిందేగా. తను దేనికీ కలిసిరాడు. ఆ ఇంట్లో మేం ప్రక్క ప్రక్కన వుంటే ఇక అంతే సంగతులు. మీ వదినకి ఈ వైజాగ్,

వచ్చేనెల నుండి ప్రభవ ఉగాది మినీకథల పోటీ కథలను ప్రచురిస్తాము.

— కె.ర.

తనకి ఇక్కడ బాగా వీలుగా వుంది. అందుకని ఇక్కడే ఇల్లు కట్టుకుని సెటిలయితే బాగుంటుందని..." పూర్తి చేశాడతను.

"చాలా మంచి ఆలోచన అన్నయ్యా! తప్పకుండా మీరు ఇల్లు కడతారు" అని సంతోషం వెలిబుచ్చింది.

ఇంకా ఏదో ఆలోచిస్తున్న ప్రభ ముఖంలోకి చూస్తూ "ఏమిటొదినా? ఇక దేనికి ఆలోచన?" అంది.

"అది కాదు సరోజా! మా దగ్గర ప్రస్తుతం 40 వేలున్నాయి. ఇల్లు కట్టాలంటే ఇంకో 30 వేలన్నా చేత్తో పట్టుకోవాలి. మా అన్నయ్యది మంచి బిజినెస్ కదా! ఆయనను డబ్బు అడగమంటున్నాను. అప్పు రూపంగానే సుమా! ఇద్దరం ఉద్యోగాలు చేస్తున్నాం. తీర్చెయ్యలేమూ?"

"నాకదే ఇష్టం లేదు" అంటూ విశ్వం తల అడ్డంగా ఊపాడు.

విషయం సీరియస్ అయినప్పటికీ, ఒకరి అభిప్రాయాలు ఒకరు మన్నించుకుంటూ మాట్లాడే తీరు ఆమెకి బాగా నచ్చింది. తను కూడా కొంతసేపు మాట్లాడి ఇంటికొచ్చేసింది.

స్థలం కొనడం, పునాదులు వెయ్యడం, అంతా చకచక రోజుల మీద పని జరిపించేసాడు విశ్వం. ఊళ్ళో వున్న వాటా అమ్మి కొంచెం, లోను తీసుకుని కొంచెం డబ్బు సమకూర్చుకున్నాడతను. ఒకసారి ఇల్లు కడుతున్న చోటికి సరోజని తీసుకెళ్ళాడు.

అన్నీ చూపిస్తూ, "చూడు సరోజా! ఆ ప్రక్క స్థలం అమ్మకానికి సిద్ధంగా వుంది. మీకెలాగూ సొంత ఊర్లో ఇల్లు లేదు. నువ్వు కూడా ఇక్కడ చిన్న ఇల్లు కట్టుకుంటే, మనిద్దరం ఒకరికొకరు అండగా వుంటాం" అన్నాడు.

"అవును సరోజా! మీకెలాగూ ఊరవతల పనికిమాలిన బీడు పడి వుంది. దానిని మీ ఆయన సాగుచేసి పంట పొలం చేస్తారన్నది కల్ల. అందుకని దానిని అమ్మెయ్యండి. తర్వాత లోనులో కూడా కొంచెం డబ్బు తీసుకున్నారంటే ఒకమాదిరి ఇల్లు కట్టెయ్యొచ్చు. ఈ ఊర్లో నెల నెలా అద్దె క్రింద ఎంత డబ్బు పొయ్యవలసి వస్తుందో చూస్తున్నావు కదా!" అంది ప్రభ.

సాలోచనగా ఆ విషయమే ఆలోచిస్తూ ఇంటికెళ్ళి రాత్రి భర్తకి అంతా వివరించి చెప్పింది. సొంత ఇల్లు అనేటప్పటికి కొంచెం ఊపు వచ్చింది అతనికి కూడా. మర్నాడు తాను కూడా సరోజతో పాటు విశ్వం దగ్గరకి బయలుదేరాడు. ఆ మాత్రానికే సరోజ పొంగిపోయింది. స్థలం అదీ చూశాడు. కొంటానని చెప్పాడు. తిరిగి చీకటి పడుతుండగా ఇంటికి వచ్చేసారు.

మర్నాడు స్థలం అమ్మే అతని ఇంటికి వెడదామని అతనిని బయలుదేరదీసింది.

ఉన్న చోటునుండి కదలకుండా "అబ్బే, ఆ స్థలం నేను కొనాలనుకోవడం లేదు. ఏదోలాగా మీ అన్నయ్యకి ఆ సంగతి చెప్పెయ్యి" అంటూ తాపీగా పుస్తకంలోకి తలదూర్చాడు.

"ఏం? ఎందుకని..." ఒళ్ళు మండుకుపోతుంటే అడిగింది.

"ఎందుకమ్మాయి? గొడవ... ఈ ఊళ్ళో ఇక స్థలాలే లేవా అది తప్పితే..." అంటూ దీర్ఘం తీసింది కాంతం.

'అహ... ఈవిడ ఏదో నూరిపోసింది...'అనుకుంది.

మర్నాడు అసలు విషయం ప్రక్కింటి గౌరి చెప్పింది.

"మా సరోజ అక్కడ ఇల్లు కట్టిందంటే సంవత్సరానికి 9 నెలలు వాళ్ళన్న ఇంట్లోనే వుంటుంది. మా వాడసలే అమాయకుడా... అన్నా చెల్లెళ్ళిద్దరూ వాడిని బాగా ఆడించేస్తారు..."అందిట.

'విశ్వం ఎంత గౌరవంగా చూస్తాడు తన భర్తని. అయినా అక్క అంటే మాత్రం ఇతనికి తెలివి వుండొద్దూ... కొంటానని చెప్పి తిరిగి వెనక్కి తిరిగి పోవడం ఏం మర్యాద? ఎంత మంచి స్థలం అది. ఇంకో చోట అయితే ఎంత ఎక్కువ డబ్బు ముట్టచెప్పాలో...'

ఆదిలోనే హంసపాదు అన్నట్లు నిరుత్సాహంలో పడిపోయింది సరోజ.

విశ్వం ఇల్లు కట్టడం పూర్తి అయింది. ప్రభ ముఖంలో కొత్త కొత్త కాంతులు చిమ్ముతుండగా గృహప్రవేశం చేశాడతను.

అప్పుడు మరోసారి ఇల్లు విషయం గుర్తుచేసింది ప్రభ.

ఇంకోచోట స్థలం చూడమని అన్ననే అడిగింది సరోజ.

పదిహేను రోజుల్లో ఇంకో స్థలం చూసి, చూడడానికి రమ్మని కబురు పెట్టాడతను. ఈసారి స్థలం చూడడానికి కాంతం కూడా వచ్చింది. ఆ స్థలంలో రెండు చూరు పాకలు పడివున్నాయి. ఆ స్థలం గలాయనికి నాల్గు గేదెలు వుండేవట. ఇప్పుడు కొడుకు ఇంటికి మకాం మారుస్తూ, గేదెలను బావమరిది ఇంటికి తోలేశాడు. స్థలం అమ్మకానికి వచ్చాక ఈ పాకలవీ కూడా తీసేసి గుంజలు బావమరిది ఇంటికి పంపేస్తాడట. వివరాలన్నీ తెలుసుకుని ఇంటికి వచ్చేసారు.

రాత్రి భోజనాలు అయ్యాయి."అయితే, ఆ స్థలం ఖాయం అయినట్లేనా?"సరోజే ముందు కదిపింది.

"అబ్బ... ఆ గేదెలను అక్కడ ఎన్నాళ్ళబట్టి మేపుతున్నాడో అతను. ఆ పేడ... ఆ కంపు... ఒక నిమిషం భరించలేకపోయాను. చూస్తూ చూస్తూ ఆ పాక


# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202

By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

స్థలంలో ఇల్లు కట్టుకోవాలంటే ఏదోలా అనిపిస్తుంది..." కంపరంగా చెప్పింది కాంతం.

అసలు ఈవిడ తమని ఇల్లు కట్టనిస్తుందా అని అనుమానం వచ్చింది సరోజకి.

భర్త ఏమంటాడోనని అతని వంక చూసింది.

"పోనీ ఇంకో స్థలం చూసుకుంటే..." అక్క మాటలకు వత్తాసుగా అన్నాడు.

"అహ... ఇంకో స్థలం చూసిపెట్టడానికి మా అన్నయ్యకి తీరిక దొరుకుతుంది. అదింకో నాల్గువేలు ధర పలుకుతుంది. అప్పుడు మీరు కొని ఇల్లు కడుదురు గాని..." అంటూ విసురుగా పలికి రూంలోకి వచ్చేసింది.

'అసలు తన భర్తకి బుర్ర వుందా? ఏదో పాతకాలం మనిషి కాంతం. తనకి తెలియదనుకోవచ్చు. ఈయన ఉద్యోగం చేస్తున్న మనిషాయె! ఆ మాత్రం తెలుసుకోవద్దూ? ఆ స్థలం శుభ్రం సంగతి అన్నయ్య చూసుకుంటానని చెప్పాడు కదా, ఇక సమస్య దేనికో...' ఆలోచిస్తూ చాలా రాత్రి గడిచాక నిద్రపోయిందామె.

మర్నాడు వంటచేసి పుస్తకం చదువుతుంటే బ్యాంకులో డబ్బు డ్రా చేసుకొచ్చాడు మూర్తి.

ఆమె ఒళ్ళో డబ్బు పడేస్తూ "సాయంకాలం మీ అన్నయ్య ఇంటికెళ్ళి ఆ స్థలం కొనిపించుకురా..." అంటూనే వచ్చినంత వేగంగా తిరిగి ఆఫీస్‌కి వెళ్ళిపోయాడు. అక్కడే కూర్చుని జాకెట్ కుట్టుకుంటున్న కాంతం ముఖం పాలిపోవడం గమనించిందామె. అంత ఏడుపెందుకో అర్థం కాలేదు.

అనుకొన్న స్థలం దొరికింది. భర్త చేత లోనుకై అప్లికేషన్ పెట్టించింది. నెలరోజులు గడిచాయి.

"వర్షాలు వచ్చేస్తాయమ్మా! ఇల్లు తొందరగా మొదలెట్టాలి..." అంటూ విశ్వం గొడవ చెయ్యసాగాడు.

లోను సంగతి చెప్పింది. ఒకసారి తనుకూడా మూర్తి ఆఫీస్‌కెళ్ళి కనుక్కుంటానని అన్నాడు.

మర్నాడు మధ్యాహ్నం నల్లగా కమిలిన ముఖంతో విశ్వం ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో అతని రాకకు ఆశ్చర్యపోయింది సరోజ.

"తృణమో పణమో ముట్టచెప్పంది, ఈ రోజుల్లో ఏం పనవుతుంది? అయినా ఏడేళ్ళబట్టి పనిచేస్తున్నాడు. ఆ మాత్రం తెలియకపోతే ఎలా? లోను అప్లికేషన్ పెట్టి చక్కా ఊరుకున్నాడు మీ ఆయన. అది కాస్త ఇన్నాళ్ళు సెక్షన్ ఆఫీసర్ గారి సొరుగులో పడివుంది. ఇవాళ ఒక వంద మామిడిపళ్ళ బుట్ట పట్టుకెళ్ళి సమర్పించుకుంటే అది అక్కడి నుంచి కదిలింది. ఇక బెంగపడకు. లోను డబ్బు వచ్చేస్తుంది" అన్నాడు.

అన్న తెలివిగా శాంక్షన్ చేయించినందుకు నవ్వాలో, భర్తని విమర్శించినందుకు ఏడవాలో తెలియలేదామెకు.

లోను డబ్బు వచ్చింది. బీడు అమ్మకం కూడా అయ్యింది. ఇల్లు కట్టడం మొదలుపెట్టారు. భర్త తోటి 40 రోజులు సెలవు పెట్టించింది. ఇవన్నీ చూస్తూ కాంతం ఇంకా ఉడికిపోసాగింది. అస్తమాను ఏదో ఒక మాట పిల్లిమీద ఎలకమీద వంకపెట్టి అనేది.

'తను తన పుట్టింటికి ఏం దోచిపెట్టడం లేదు కదా! తమ కోసమే కదా ఇల్లు కట్టించుకొంటూంది... అది అర్థం చేసుకోదే ఈ మనిషి?...'అనుకుంది. అయినా రెండు నెలలు వుండి వెళ్ళిపోతానన్న మనిషిని 2-1/2 సంవత్సరాలు వుంచుకుని పెద్దదానిగా గౌరవించడం తాము చేసిన పొరపాటేమో అనిపించింది.

మేస్త్రీ లెక్కలు, కూలీల రోజువారి డబ్బు అంతా గజిబిజిగా అనిపించసాగాయి మూర్తికి. విసుగు ఎక్కువయ్యింది. దానికి తోడు వాళ్ళకి కావలసిన వన్నీ ఎప్పటికప్పుడు బజారుకెళ్ళి తేవలసి వచ్చేది. ఎండలో అలా సైకిలుమీద తిరగడం అలవాటు లేక ఊరికే హైరాన పడిపోసాగాడు.

"మీరు చెయ్యకపోతే ఎలాగండీ? అలా విసుక్కుంటే ఆ మేస్త్రీకి ఇంకా కోపం రాదు?" అని నిలదీసింది ఒకరోజు సరోజ.

"అసలు... నువ్వు మొదలెట్టావు. ఎవరితో చేయించుకుంటావో పనులు, నీ ఇష్టం. నీవే చూసుకో అంతా. నా వల్ల కాదు" అని గట్టిగా చెప్పేసి ఇంటికెళ్ళిపోయాడతను. అతను అలా కోపంగా చెపుతూ వెళ్ళిపోతుంటే మేస్త్రీ, కూలీలు వాళ్ళిద్దరి వంకా ఎగాదిగా చూడసాగారు. భూమిలో అక్కడే కూరుకుపోతే బాగుణ్ను అనిపించిందామెకు.

ఒకసారి దిగాక... తప్పదు కదా... అందులో విశ్వం సెలవంతా ముందే వాడేసుకున్నాడు. వచ్చినట్లు ఇంటికి కబురంపి తమ్ముణ్ణి రప్పించుకుంది.

ఆ సమస్య అలా తీరిందనుకుంటే ఇంకొకటి వచ్చిపడింది. ఇల్లు కట్టేవాళ్ళు రోజూ మధ్యాహ్నం ఒట్టి టీ గాక, ఏదో ఒక టిఫిన్ చేసి పెట్టి తీరాలన్నారు.

తాను, తమ్ముడు ఇల్లు కట్టించడం దగ్గర వున్నారు కనుక ఆడపడుచుని టిఫిన్ చేసి భర్తచేత పంపించమని ఇంటికి కబురుపెట్టింది.

ఒకర్తినీ ఇంటిపనీ, వంటపనీ చేసుకోలేకపోతున్నాను. మళ్ళీ మధ్యాహ్నం టిఫిన్ చేయడం నావల్ల కాదు... అంటూ కాంతం తిరిగి బదులిచ్చింది.

'తన అత్తగారింట్లో ఎప్పుడూ పదిహేను మందికి వండి వడ్డించే ఆవిడ, ఇక్కడ నలుగురికి టిఫిన్ చెయ్యలేకపోతుందంటే ఎవరు నమ్ముతారు? తన మీద కసి తీర్చుకుంటుందావిడ...'అనుకుంది.

'అంతా నా ఖర్మ' అని తలకొట్టుకుంది. అది చూసి

718-899-5959 OPEN SEVEN DAYS A WEEK

ALI ENTERPRISES

AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

ఏమనుకున్నాడో, ఏమో...“ రోజూ నేను మధ్యాహ్నం హోటలుకెళ్ళి తెచ్చిస్తాలే”అని అన్నాడు మూర్తి. గుడ్డిలో మెల్ల అని నిట్టూర్చింది.

గదులు కట్టడం అయ్యింది. పనిలో పని రంగులవీ వేయించుకోవడం, బయట ఇనుపగేటు పెట్టించుకోవడం అంతా చేయించుకోమన్నాడు విశ్వం. భర్తని అడిగింది. అతనికి కూడా భార్య తెలివితేటల మీద నమ్మకం వచ్చింది గామోసు. ఆ ఉత్సాహంలో సరే నన్నాడు. ఒక 1000 రూపాయిలు మాత్రం ప్రక్కన పెట్టి మిగతా డబ్బుతో మిగిలివున్న పనులన్నీ చేయించింది.

ఆ రోజుతో ఇంటిపని పూర్తయినట్లే. తమ్ముడు సినిమా కెళ్ళాడు. కాంతం గుడికి వెళ్ళింది. మంచం మీద పడుకున్న సరోజకి చాలా అలసటగా వుంది. ఈ ఇంటి గొడవలో పడి ఆమె తన ఆరోగ్యాన్ని సరిగ్గా పట్టించుకోలేదు. చిక్కి సగమయ్యింది. ఇంటిలో చిన్న చిన్న గొడవలు... బయట డబ్బు వ్యవహారంతో తల బొప్పి కట్టిందామెకు.‘ ఏమైతేనేం దేవుని దయవలన వుండడానికి ఇంత గూడు తయారయ్యింది. అదే పదివేలు!’అనుకుని ఆ సంధ్యా సమయంలో దేవునికి మనసారా నమస్కరించింది.

చేటలో బియ్యం ఏరుతున్న సరోజ ముందుగదిలో మాటలు వినపడడంతో చేస్తున్న పని ఆపి చెవి రిక్కించి వినసాగింది.

“అది కాదురా... అబ్బాయి, మా పినమామ గారిని కూడా రమ్మని వ్రాయకపోతే ఎలా? మా అత్తగారిని పిలిచి వాళ్ళని పిలవకపోతే బాగుంటుందా?” కాంతం చిన్నగా మాట్లాడుతుంది.

“సర్లే, వాళ్ళకి కూడా లెటర్ వ్రాస్తాను” అంటున్నాడు మూర్తి.

ఏమిటీ వీళ్ళ మంతనాలు అనుకుంటూ హాలులోకి వచ్చింది.

మరదలిని మాస్తూనే ఇష్టంలేనట్లు ముఖం చిట్లించింది కాంతం.

“దేనికి ఉత్తరాలు వ్రాయడం?” అడిగింది.

“మన ఇంటి గృహ ప్రవేశానికి రమ్మని...” బదులిచ్చాడు.

“అసలు ముహూర్తం ఎప్పుడు నిర్ణయించారో?... ఇంట్లో వాళ్ళకి కూడా చెప్పకుండా...” కావాలనే వ్యంగ్యంగా అడిగింది.

“మొన్న అక్క గుడిలో పంతులుగారిని అడిగి కాగితం మీద వ్రాయించుకొచ్చింది. ఈ నెల 10న మన గృహప్రవేశం. ఇదే గదా మన ఇంటిలో మొదటి కార్యం. అందుకనే మీ తరఫువాళ్ళకి, మా తరఫు వాళ్ళకి అందరినీ రమ్మని ఉత్తరాలు వ్రాస్తున్నాను.”

ఒళ్ళంతా భగభగ మండసాగింది సరోజకి. ‘పగలన రాత్రనక శారీరకంగా, మానసికంగా కష్టపడి ఈ నాటికి ఇంటికి ఒక రూపం తీసుకువచ్చింది తను. నాల్గుసార్లు ఎండలో తిరిగి విసుక్కుని ఈయన, టిఫిన్ పంపించమంటే కసురుకుని ఆవిడ పని ఎగ్గొట్టారు. ఇప్పుడు తగుదునమ్మా అంటూ తనకి కూడా ముందు తెలియపరచకుండా గృహప్రవేశం... ఆహ్వానాలు అంటూ మర్యాదలు వెయ్యడానికి బయలుదేరుతున్నారు...

అసలు తన బంగారం మంచిదయితే... మిగతా వాళ్ళని అనుకోవచ్చు!’అనుకుంటూ మూర్తిపైన లోలోనే విసుక్కోసాగింది. కాని పైకి మాత్రం ఏం తేలకుండా,

“అహ... ఇప్పుడన్నా నాకు చెప్పారు. సంతోషం. మన దగ్గర ప్రస్తుతం 1000 రూపాయలే వున్నాయి. ముఖ్యమైన వాళ్ళనే పిలుచుకుని పొదుపుగా ఖర్చుకానిస్తే చాలా మంచిది” విసురుగా అంది.

“అయితే వచ్చిన వాళ్ళను మర్నాడే పంపేస్తావా? పల్లెటూరి నుండి పనిగట్టుకు వస్తారు వాళ్ళు. వాళ్ళకి సిటీ అంతా మన ఖర్చులతో చూపించొద్దా! ఆడవాళ్ళందరికి రవికల గుడ్డలు పెట్టాలి. భోజనాలు అవీ అంతా వెయ్యి రూపాయిలతో ఏమవుతాయి? ఖర్చు అని ఇప్పుడు వెనకాడితే తర్వాత మనకి మిగిలేది అవమానమే” ఈసడింపుగా అంది కాంతం.

“అయితే అప్పు చేసి పప్పుకూడు పెట్టమంటారా?” కోపంగా అడిగింది.

“అప్పు అయితే అయ్యిందిలే. అందరినీ పిలవకపోతే బాగుండదు” అన్నాడు మూర్తి.

‘అసలు... ఈ మనిషికి ఏమన్నా తెలుస్తుందా? ఇల్లు కట్టి వున్న డబ్బు అంతా ఖర్చు పెట్టారు. ఇక గృహప్రవేశం అయ్యాక కూడా చిన్న చిన్న పనులకు ఖర్చుచెయ్యాల్సి వుంటుంది. అన్నీ తెలిసి కూడా అప్పు అంటే అదేదో తేలికయిన విషయంలా మాట్లాడుతాడే...’

“అయితే అదేదో మీరే తేల్చుకోండి... నా మాట ఎప్పుడు సరిగ్గా విన్నారు కనుక...” అంటూ విసురుగా వంటగదిలోకి వచ్చేసింది.

మర్నాటి నుంచి అక్కగారు లిస్టు వ్రాసివ్వడం, తమ్ముడుగారు బజారువెళ్ళి సంచులు, సంచుల సరుకులు మోసుకురావడం... అన్నీ కళ్ళప్పగించి చూస్తుంది సరోజ. బంధువులందరికి ఉత్తరాలు వెళ్ళాయి.

అన్నగారికి స్వయంగా చెప్పడానికి బయలుదేర బోతుంది ఆవాళ.

“నీ గాజులివ్వు...”అంటూ అడిగిన మూర్తిని చూసి ఒక్కసారి ఉలిక్కిపడింది సరోజ.

“ఎందుకు?”

“ఖర్చులకు డబ్బు లేదు... బ్యాంకిలో పెట్టి తెద్దామని.”

“ఏం అప్పేదో చేస్తానన్నారుగా... ఎవరినన్నా అడగలేకపోయారా?”

“నాకంతగా పెద్ద సాయం చేసేవారు ఎవరూ లేరిక్కడ.”

“అందుకని నేను గాజులు ఇచ్చి రేపొద్దున నలుగురిలో బోసిగా తిరగాలా?”

దానికి జవాబివ్వక “ఇవ్వు, నేను వెళ్ళాలి...” గట్టిగా గొంతు పెంచి అడిగాడు.

“అయితే ఇవ్వక తప్పదా... ” నిస్సహాయురాలై కళ్ళ నీళ్ళు తిరుగుతుండగా అడిగింది.

అదంతా గమనించే సున్నితత్వం అతనిలో లేదు. ఒకవైపు కాంతం హేళన చూపులు. మరొక వంక చెప్పిన పని వెంటనే చెయ్యక మొండికేస్తున్న భార్య. సహనం నశించింది.

అంతే... చెంప చెళ్ళున పేలి సరోజకి కళ్ళముందు చీకట్లు ముసిరాయి. విసురుగా తనే గాజులు తీసుకుని వెళ్ళిపోయాడతను.

‘తను తన తెలివితేటలతో మగవాడిలా వ్యవహరించి ఇల్లు కట్టగలిగింది. కాని తెలివితక్కువ మగడితో ఎలా మసలుకోవాలో తెలియక చెంపదెబ్బ తింది. తెలివికి, చేసిన శ్రమకు ఫలితం ఇదా! ఇంకా ముందు జీవితంలో ఇలాంటివి ఎన్ని అనుభవించాలో...’ అనుకుంటున్న సరోజకి ఏడుపు ఉప్పెనలా ముంచుకురాగా మంచం మీద బోర్లా పడిపోయింది.






## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. Evolutionally, elephants have appeared only in Asian And African continents. The Indian (Asian) elephant is about 1/3 rd smaller and lighter than African. Asian elephants have triangular ears and are only 1/3rd the size of an African one. On the trunk, the Asian has one lip, while African one has 2 lips.
2. 97.1$^{o}$F; and it regualtes its temparature mostly by flapping its ears. The temparature difference between arterial and venous blood is about 16$^{o}$F. The only other way is to play in water ! Sometimes staying in shade also helps.
3. About 40,000 muscles !
4. Tusks start growing from the age of 2; and they never stop growing !They may get broken or fall off. The rate of growth is less in Asiatic ones.
5. The heaviest pair of tusks, each weighing about 258 lbs, is in amuseum in Benin, West Africa. The longest one is about 11½ feet long and is in Bronx, NY
6. The biggest elephant 'caught' or killed, was about 13'8" at the shoulders and weighed 26,300 lbs. "Jumbo", Barnum and Bailey's star attraction in yester years, was about 13' and weighed about 20,000 lbs. Presently, Barnum and Bailey have "King Tusk" which is about 13' tall and 14,732 lbs.
7. Not really ! In fact, juniority is the rule at times ! When the baby elephants want to take a nap or rest, the whole herd rests. When the herd moves, the leader is not necessarily the senior most. At the water-holes, seniority is the rule !
8. Yes ! But most of them don't like to. Asiatic ones prefer swimming and they suck in lots of air to get good buoyancy. Adults drink upto 30 gallons water at a time.
9. Circus people say, that the elephants are best trained at age 2, females easier.
10. Recent research has shown that that elephants undoubtedly communicate with each other by using high frequency sounds.
11. The elephant's closest living relative is hyrax, which also is a vegetarian.
12. No, not yet. Although it is said, God has a 'white' elephant as his vehicle, and King Mahendra of Nepal was presented with a shite elephant long long ago (but never prooved), scientists do believe that it won't be long before a chromosomal aberation can take place and we see a white elephant, like white tigers.
13. According to Guinness, the heaviest brain of an elephant recorded is an exceptional 16.5 lbs in the case of a 2.17 ton Asiatic cow. The usual weight of brain of the African bulls, is around 9½-12 lbs. Elephants have good memory !
14. Yes, they can !In fact they do better than horses when they carry loads in keeping the balance while climbing up. In 1890, the tracks of an elephant were found at 15,000 feet on Mt Kilimanjaro, Tanzania.
15. Poaching is the commonest cause of death for elephants ("man's help"). Loss of teeth, without which it can not chew (lack of food) is the next commonest cause.
16. The elephant's trunk is more than a hand for us. It is useful in drinking water, to take a 'shower', in picking up objects/food, to steer the cubs, to breath etc.
17. Matriarch is the leader/director/chief executive of the herd; usually a female.
18. No other animal has such previlage !
19. Eelphants live for about 70 years; better in captivity than in the wild.
20. You guessed it right ! Japan, china and Korea in that order are known to import ivory illegally, from Africa and thro' Singapore. Recently Singapore has banned import and export of ivory and these merchants are looking elsewhere.

---

**NEWS:** 1. On April 5, 1987, fourteen juniors from Passaic High School were inducted into the National Honor Society. Ms. Sirisha Golthi is one of amongst them. She is a sixteen year old member of TFAS. TFAS congratulates Sirisha on her achievement.

---

A suggestion:

" I would like to suggest that a page or two could be provided in TELUGU JYOTHI, where people could give a friend or relatives of theirs a message. An example would be, i could say "Happy Birthday" to some one." .. Ms. Anupama Kattoju (18 yrs.)
Mahway, N.J.

Your Contributions are invited. Please Participate.

# శోభ సిల్కు చీరెలు

## SHOBHA SILK SAREES

పేరెన్నికగన్న, నాణ్యమైన
కాంచీపురపు సిల్కు చీరెలు కాంచీపురపు ధరలతో

PURE KANCHIPURAM SILK SAREES AT KANCHIPURAM PRICES

## AT

# UNITED INDIA

## యునైటెడ్ ఇండియా షాపులో

ఇవేగాక, మావద్ద పచారీ సామానులు, దినుసులు, పండ్లు
కూరగాయలు కూడా లభించును.

INDIAN GROCERIES, SPICES & FRUITS

143-01 Holly Avenue
Flushing, New York 11355
(718) 359-1959

NEAR HINDU TEMPLE, FLUSHING, NY

(న్యూయార్క్ హిందూ దేవాలయమునకు అతిదగ్గరలో)

# SAPNA SAREES & APPLIANCES

ONE STOP SHOPPING



FOR YOUR NEEDS

**LOW, LOW PRICES ON**

**110–220 Volts**

**Electrical &**

**Electronic Appliances**

అందమైన చీరలు
సరసమైన ధరలు

*Mail Orders Accepted.*

**Watches**
**Cameras**
**Vedeos • TV's**
**Luggages**
**Pens, etc.**

★ ★ **116 East 28TH Street** ★ ★

(Between Park & Lexington Avenues)

New York, NY 10016

**Tel: (212) 689–6182**

# Sam and Raj Appliance Discount Center

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES—UP TO 45% OFF

•

LARGE SELECTION OF SONY TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & COM CORDERS

•

CANON COPIER

•

OPEN 7 DAYS

(718) 651-6969

(718) 446-1004

WE CARRY ALL OF THESE ITEMS — PLUS MUCH MORE
SELECTIONS AT VERY COMPETITIVE SAVINGS!

37-08 74th ST., JACKSON HTS., QUEENS

NEW YORK 11372